జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 06, అక్టోబర్ 2024

## డిజిటల్ మీడియాలో ..
# జయహో "మహానాడు"
# 2,03,132
## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్



మార్చి 1న ప్రారంభమైన మన
మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న
మా అభిమాన పాఠకుల
అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్
మార్తి సుబ్రమణ్యం
సంపాదక సారధ్యంలో





బోడెపూడి సుబ్బారావు (BSR)
సారధ్యంలో



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 06, అక్టోబర్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం


## మరోసారి మానవత్వం చాటుకున్న చంద్రబాబు



- అభిమాని చిరకాల కోరిక తీర్చిన సీఎం చంద్రబాబు నాయుడు

**రేణిగుంట,మహానాడు:** శనివారం ఉదయం తిరుమల తిరుపతి రెండు రోజుల పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణంలో రేణిగుంట విమానాశ్రయం నందు తనను ప్రాణంగా అభిమానించే అభిమానిని కలిసి అతని చిరకాల ఆకాంక్షను నెరవేరుస్తూ తానున్నానని భరోసా కల్పించారు.

అతని ఆరోగ్యం మెరుగుదలకు ఐదు లక్షల రూపాయల తక్షణ ఆర్థిక సాయం ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అందచేసి







# సమంత సరే.. జిత్వానీ జైలు సంగతేంటి?

- నాగార్జున ఫ్యామిలీపై మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు
- సమంతను కేటీఆర్ వద్దకు వెళ్లాలని నాగ్-చైతన్య ఒత్తిడి చేశారన్న సురేఖ
- సమంత విడాకులకు కేటీఆరే కారణమంటూ మంత్రి ఆరోపణ
- నాగార్జున-సమంతపై సురేఖ వ్యాఖ్యలు ఖండించిన సినీ పెద్దలు
- మంత్రి వ్యాఖ్యలు ఖండించిన జూనియర్ ఎన్టీఆర్, ప్రకాష్‌రాజ్, పోసాని, రోజా, వర్మ
- నాడు జిత్వానీని జైలుకు పంపిన జగన్ చర్యను ఖండించని సినీ పెద్దలు
- సమంత తెలుగునటి కాకున్నా నాగార్జునకు సినీ పెద్దల మద్దతు
- మరి జిత్వానీ అరెస్టును ఎందుకు ఖండించలేదంటున్న సినీ 'నెటిజనం'
- జగన్‌ను చూస్తే ఫ్యాంట్లు తడుస్తాయా అంటూ ఎద్దేవా
- మీ సినిమా టికెట్ల రేట్లు పెంచరన్న భయమా అంటూ ప్రశ్నల వర్షం
- నాగార్జునకు ఒక రూలు.. జిత్వానీకి ఇంకో రూలా అంటూ లా పాయింట్లు
- తమ్మారెడ్డి, ఎన్టీఆర్, పోసాని, శివాజీ, రోజా, అలీ, వర్మ, నట్టికుమార్ స్పందిస్తారా?

(మార్తి సుబ్రహ్మణ్యం)

తెలుగు సినిమా పెద్దలు ధృతరాష్ట్రపాత్ర పోషిస్తున్నారా?.. పైసలు, పలుకుబడి ఉన్న వారి చంకెక్కే పద్ధతి ఇంకా కొనసాగిస్తున్నారా? నాగార్జున ఫ్యామిలీపై మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు ఖండించేందుకు చూపిన ఉత్సాహం, నటి జిత్వానీ అరెస్టుపై ఎందుకు చూపలేదు? సమంత తెలుగునటి కానప్పుడు, జిత్వానీ కూడా తెలుగునటి కాదు కదా? మరి ఆగ్రహం-ఆవేదన-రోదన-వేదనలో ఎందుకీ పక్షపాతం? అప్పుడు జిత్వానీని అరెస్టు చేయించిన జగన్‌పై ఈ ఫైర్ ఏదీ? ఈ ఏడుపులూ పెడబొబ్బలు ఏవీ? అప్పుడు ఈ సినీ పెద్దలు ఎందుకు నవరంధ్రాలు మిగతా.. 2లో



## నాగార్జునపై కేసు నమోదు

- మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో కసిరెడ్డి భాస్కరరెడ్డి ఫిర్యాదు
- నాగార్జున కుటుంబంపై మంత్రి సురేఖ వ్యాఖ్యల దుమారం
- ఆమెపై నాగార్జున క్రిమినల్, పరువునష్టం కేసు

**హైదరాబాద్,మహానాడు:** ఎన్ కన్వెన్షన్ సెంటర్ అధినేత అక్కినేని నాగార్జునపై మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. హైటెక్ సిటీకి సమీపంలో ఉన్న తమ్మిడికుంట చెరువును కబ్జా చేసి ఎన్ కన్వెన్షన్ సెంటర్ ను నిర్మించిన నాగార్జునపై, కేసు నమోదు చేయాలని మిగతా.. 2లో



## టీటీడీలో ప్రక్షాళన ప్రారంభించాం..

- భక్తుల మనోభీష్టం మేరకు అత్యుత్తమ సేవలందిస్తాం
- రూ.13.40 కోట్లతో నిర్మించిన వకుళమాత వంటశాలను ప్రారంభించిన సీఎం చంద్రబాబు నాయుడు

**తిరుమల,మహానాడు:** శ్రీవారి ప్రసాదం నాణ్యత విషయంలో రాజీపడబోమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గతంలో ప్రసాదం బాగోలేదని చాలాసార్లు భక్తులు ఆందోళన చేస్తే, నాటి పాలకులు పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం పూర్తి ప్రక్షాళన చేపట్టామని...భక్తుల అభిప్రాయాన్ని మిగతా.. 2లో



### ఇసుకపై అసత్య ప్రచారం...

## సీఎం సీరియస్!

- నిందితులపై కఠిన చర్యలకు ఆదేశాలు జారీ

**అమరావతి, మహానాడు:** ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం ఇసుకను ఉచితంగా పంపిణీ చేస్తోంది. అయితే, ఉచిత ఇసుకపై సామాజిక మాధ్యమం వేదికగా సాగుతున్న అసత్య ప్రచారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. అసత్య ప్రచారానికి పాల్పడుతున్న వ్యక్తులపై కఠిన చర్యలకు వెనుకాడవద్దని గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనాకు ఆదేశాలు చేశారు. మిగతా.. 2లో



## కాకా.. పేదోళ్ల ధైర్యం

- కేటీఆర్‌కు పేదలపై ప్రేమ ఉంటే ఫామ్ హౌస్‌లో కొంత భూమిని పేదలకు దానం చేయండి..
- మీరు ఫామ్ హౌజుల్లో జమీందారుల్లా బతుకుతారు. పేదలు మాత్రం మూసీ ముంపులో బతకాలా?
- జి.వెంకటస్వామి (కాకా) 95వ జయంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,మహానాడు:** తెలంగాణ నుంచి జాతీయ స్థాయికి ఎదిగిన అతి కొద్దిమందిలో కాకా ఒకరు. గతంలో ఉన్నవారు కాకాను కాంగ్రెస్ పార్టీ కోణంలో చూశారో.. లేక ఆయన్ను ప్రజల నుంచి దూరం చేయాలనుకున్నారో తెలియదు. కాకా జయంతిని ప్రభుత్వం అధికారికంగా చేయాలని నేను అధికారులను ఆదేశించా.

ఆనాడు తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ మరుగున పడకూడదని కాకా సోనియమ్మను ఒప్పించారు. ఇప్పుడు గొప్పలు చెప్పుకుంటున్న వాళ్లు ఆనాడు ఎన్నికల్లో గెలిచేందుకు కాకా సహకారం తీసుకున్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత, ఆయన జయంతిని అధికారికంగా జరపకుండా విస్మరించారు.

కాకా పేదల మనిషి.. ఆయన పేదోళ్ల ధైర్యం.. 80 వేల మందికి పైగా నిరుపేదలకు ఇండ్లు ఇప్పించిన ఘనత కాకాది. ఆనాడు సింగరేణి సంస్థను కాపాడి కార్మికులకు అండగా నిలిచిన గొప్ప వ్యక్తి కాకా. జాతీయ స్థాయిలో నెహ్రూ ను చాచా అని పిలిస్తే.. రాష్ట్రంలో గడ్డం వెంకటస్వామిని కాకా అని ప్రజలు ఆప్యాయంగా పిలుచుకుంటారు.

జాతీయ కాంగ్రెస్ కార్యాలయానికి తన ఇంటిని ఇచ్చేసిన కాంగ్రెస్ వాది కాకా. మిగతా.. 2లో



## మృతుల్లో మావోయిస్టు అగ్రనేత నంబళ్ల కేశవరావు, వాసుదేవరావు?

- కమలేశ్ , నీతి ఊర్మిళ మృతి
- 36 మంది మావోల మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం


**ఛత్తీస్‌గఢ్,మహానాడు:** మావోయిస్టు పార్టీ చరిత్రలోనే అత్యంత భారీ నష్టం. ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్ కౌంటర్‌లో నిన్న 33 మంది మావోయిస్టులు మృతి చెందగా, ఇవాళ మరో మిగతా.. 2లో

## హిందూ బోర్డు కోసం గతంలోనే గళం విప్పా!



- కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ధార్మిక సంస్థ లేదు
- పవన్ కల్యాణ్ వ్యాఖ్యలకు కొనసాగింపుగా టీడీపీ, జనసేన ఎంపీలంతా గళాన్ని వినిపించాలి
- సుప్రీం కోర్టులో విజయ్ పాల్ తరఫున అభిషేక్ మను సింఘ్వి వాదనలు
- ఒక అప్పియరెన్స్‌కు రూ. 30 లక్షలఫీజు తీసుకున్న న్యాయవాది మను సింఘ్వి
- నేనొక రాజకీయ నాయకుడిని కావడం వల్లే నిబంధనల ప్రకారం కేసు విచారణ... అందుకే ఆలస్యం
- ఉండి శాసన సభ్యుడు రఘురామకృష్ణంరాజు

7లో



02

టీటీడీలో రివర్స్ టెండరింగ్ రద్దు



05

యూనివర్సిటీని రాజకీయ కేంద్రంగా మార్చిన జగన్ బావమరిది!



07

రాజకీయాలకు దగ్గుబాటి గుడ్‌బై!

జనం గుండె చప్పుడు

# మహానాడు


2

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 06, అక్టోబర్ 2024 ||


## పవన్ ఆర్ఎస్ఎస్ అజెండాని మోస్తే ప్రజలు హర్షించరు

**- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ**



**విజయవాడ, మహానాడు:** జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ సనాతన ధర్మం పేరుతో రాష్ట్రీయ స్వయం సేవక సంఘ్(ఆర్ఎస్ఎస్) అజెండాని భుజాన మోస్తే ప్రజలు హర్షించరని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ శనివారం ఒక ప్రకటనలో అన్నారు. ఎన్నికల ముందు తనకి కులం లేదు, మతం లేదు, ప్రాంతం లేదని చెప్పిన పవన్.. అధికారంలోకి వచ్చి ఉప ముఖ్యమంత్రి అయిన తరువాత సనాతన ధర్మం గురించి మాట్లాడం, రాజకీయంగా నష్టం జరిగినా పర్వాలేదని చెప్పటం ఆశ్చర్యంగా ఉందన్నారు. త్రివిక్రమ్ సినిమాల్లో పాత్రకి తగినట్టు ఒక్కో సినిమాలో ఒక్కో డైలాగ్ ఉంటుందని, ఆలాగే అధికారంలోకి వచ్చిన తరువాత సినిమాల్లో మాదిరిగా పవన్ వ్యవహారశైలి ఉందని ఎద్దేవా చేశారు.

బీజేపీ, మజ్లిస్ పార్టీలంటే అవి మతోన్మాదాన్ని రెచ్చగొట్టే పార్టీలని ప్రజలు అర్థం చేసుకుంటారని చెప్పారు. జనసేన లౌకిక పార్టీ అని, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు లౌకికవాదులే అన్నారు. అణగారిన కులాలను, వెనుకబడిన వర్గాలను, మహిళలను కించపర్చే విధానం సనాతన ధర్మంలో ఉంటుందన్నారు. జనసేన పార్టీలో వివిధ కులాలు, మతాలు, ప్రాంతాలకు చెందిన వారు ఉన్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో జనసేన అధినేత వైఖరిని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పవన్ కల్యాణ్ అభిమానులు సరిదిద్దాలని కోరారు.




## టీటీడీలో రివర్స్ టెండరింగ్ రద్దు

**తిరుమల,మహానాడు:**

టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. గత ఐదేళ్లుగా అమలవుతున్న రివర్స్ టెండరింగ్ విధానాన్ని రద్దు చేసింది. ఈ మేరకు ఈవో శ్యామలరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీ సీఎం చంద్రబాబు తిరుమల పర్యటన ముగిసిన వెంటనే ఈ ఉత్తర్వులు రావడం గమనార్హం. తిరుమలలో వీఐపీ సంస్కృతి తగ్గాలని ఏపీ సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ప్రముఖులు వచ్చినప్పుడు హడావుడి కనిపించ వద్దని.. ఆర్భాటం, అనవసర వ్యయం వద్దని టీటీడీ అధికారులకు సూచించారు. దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులను గౌరవించాలని, దురుసు ప్రవర్తన ఎక్కడ కూడా ఉండొద్దని అన్నారు.

వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సతీసమేతంగా తిరుమలకు వెళ్లిన ఏపీ సీఎం చంద్రబాబు.. పద్మావతి అతిథి గృహంలో టీటీడీ అధికారులతో శనివారం ఉదయం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. తిరుమల పవిత్రతను కాపాడేలా ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు. కొండపై గోవింద నామస్మరణ తప్ప మరొకటి వినిపించవద్దని తెలిపారు. ప్రశాంతతకు ఎక్కడా భంగం కలగకూడదని అన్నారు. భక్తుల సూచనలు, సలహాల ఆధారంగా టీటీడీ సేవలు ఉండాలని సీఎం చంద్రబాబు. లడ్డూ, అన్నప్రసాదాల నాణ్యతను మరింత మెరుగుపరచాలని పేర్కొన్నారు. తిరుమలలో వీఐపీ సంస్కృతి తగ్గాలని వ్యాఖ్యానించారు. ఆర్భాటం, అనవసర వ్యయం వద్దని సూచించారు. దేశ విదేశాల నుంచి వచ్చే వారిని గౌరవించాలని అన్నారు. దురుసు ప్రవర్తన ఎక్కడ కూడా ఉండొద్దని అన్నారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న చంద్రబాబు

**మొదటి పేజీ తరువాయి..**

మరోమారు మానవత్వం చాటుకున్నారు. తమ నాయకుడితో ఫోటో దిగాలని ఎప్పటి నుండో అనుకుంటున్న ఓ అభిమాని కోరికను తీర్చారు చంద్రబాబు నాయుడు. అంతేకాదు తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతున్న అభిమాని వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందించారు. వివరాల్లోకి వెళితే... రేణిగుంటకు చెందిన పసుపులేటి సురేంద్రబాబు(30) మానసిక దివ్యాంగుడిగా జన్మించారు. దీనికి తోడు ఇటీవల లివర్ కేన్సర్ తోడైంది.

సురేంద్ర బాబుకు చంద్రబాబు అంటే చిన్నతనం నుండే అంతులేని అభిమానం... అమితమైన ప్రేమ. తాను ఎంతో ఇష్టపడే నాయకుడైన చంద్రబాబుతో చనిపోయేలోపు ఒక్క ఫోటోనైనా దిగాలన్నది సురేంద్ర బాబు వాంఛ. ఈ విషయం చంద్రబాబుకు తెలిసింది. బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించి వస్తున్న సమయంలో ఎయిర్ పోర్టుకు పిలిపించుకుని, సురేంద్ర బాబు తో ప్రత్యేకంగా మాట్లాడి ఫోటో దిగారు.

క్యాన్సర్ తో బాధపడుతున్నందున వైద్య ఖర్చులకు రూ.5 లక్షలను ప్రభుత్వం తరపున సాయం అందించారు. భయపడొద్దని, అన్ని విధాలా అండగా ఉంటానని సురేంద్రబాబుకు సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. తన అభిమాన నేత ఆప్యాయతతో పలకరించడంతో సురేంద్రబాబు ఎంతో సంతోషించాడు.సీఎం వెంట తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే శ్రీకాళహస్తి బొజ్జల సుధీర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఇసుకపై అసత్య ప్రచారం... సీఎం సీరియస్!

**మొదటి పేజీ తరువాయి..**

ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీసేలా జరుగుతున్న ప్రచారంపై సీఎం ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజలను తప్పుదారి పట్టించేలా సాగుతున్న సామాజిక మాధ్యమ ప్రచారానికి అడ్డుకట్ట వేయాలని మీనాను ఆదేశించారు. ఉద్దేశ పూర్వక అబద్దాలతో ఉచిత ఇసుకపై ప్రజల్లో అనుమానాలు రెకెత్తెలా ప్రచారం చేస్తున్నారని, కలెక్టర్లు, ఎస్ పిలకు తగిన ఆదేశాలు జారీ చేసి, ఈ తరహా వ్యవహారాల పట్ల కఠినంగా వ్యవ హరించాలని, ప్రభుత్వం నిజాయితీగా అమలు చేస్తున్న ఇసుక విధానంపై జిల్లా స్థాయిలో నిజనిజాలను వెలికితీసి, బాధ్యులు ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని మీనాకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

## మృతుల్లో మావోయిస్టు అగ్రనేత నంబళ్ల కేశవరావు, వాసుదేవరావు?

**మొదటి పేజీ తరువాయి..**

ముగ్గురి మృతదేహాలు లభ్యమయ్యాయి. దాంతో, మరణించిన మావోయిస్టుల సంఖ్య 36కి పెరిగింది. దంతెవాడ-నారాయణపూర్ సరిహద్దుల్లోని దండ కారణ్యంలో ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. మరణిం చిన మావోయిస్టులంతా పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీకి చెందిన వారు. ఇప్పటివరకు 36 మంది మావోల మృత దేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఎన్ కౌంటర్ జరిగిన ప్రాంతంలో భారీ ఎత్తున కూంబింగ్ జరుగు తోంది.

మృతుల్లో మావోయిస్టు పార్టీ కార్యదర్శి నంబళ్ల కేశవరావు, దండకారణ్య రాష్ట్ర కమిటీ సభ్యులు తక్కల్లపల్లి వాసుదేవరావు ఉన్నట్టు భావిస్తున్నారు. ఐదు రాష్ట్రాల మోస్ట్ వాంటెడ్ మావోయిస్ట్ కమాండర్లు కమలేశ్ అలియాస్ ఆర్కే, నీతి అలియాస్ ఊర్మిళను భద్రతా బలగాలు మట్టుపెట్టాయి. కమలేశ్ ఏపీలోని విజయవాడ ప్రాంతానికి చెందినవారు. ఊర్మిళది బీజాపూర్ జిల్లా గంగలూరు ప్రాంతంగా తెలుస్తోంది.

## నాగార్జునపై కేసు నమోదు

**మొదటి పేజీ తరువాయి..**

'జనం కోసం' స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి మాదాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును లీగల్ ఒపీనియన్ కు పంపించిన మాదాపూర్ పోలీసులు, నాగార్జునపై కేసు నమోదు చేశారు.

మాదాపూర్ తుమ్మిడికుంట చెరువులో 3 ఎకరాల భూమిని కబ్జా చేసి ఎన్ కన్వెన్షన్ ను నాగార్జున కట్టారనే ఆరోపణలు ఎప్పటి నుంచో ఉన్నాయి. ఇటీవల ఎన్ కన్వెన్షన్ ను హైడ్రా కూల్చేసింది. మరోవైపు, నాగార్జున కుటుంబంపై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపిన నేపథ్యంలో.. ఆమెపై నాగార్జున క్రిమినల్, పరువునష్టం కేసు వేశారు. ఆ ఘటన జరిగిన వెంటనే పోలీసులు నాగార్జునపై కేసు నమోదు చేయడం బట్టి..రేవంత్ ప్రభుత్వం మంత్రి కొండా సురేఖకు మద్దతుగా నిలిచినట్లు స్పష్టమవుతోంది.





## టీటీడీలో ప్రక్షాళన ప్రారంభించాం..

**మొదటి పేజీ తరువాయి..**

తీసుకుంటామన్నారు.

తిరుమలలో రూ.13.40 కోట్లతో నిర్మించిన వకుళామాత వంటశాలను శనివారం సీఎం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... "వకుళా మాత కేంద్రీయ వంటశాలను ప్రారంభించడం ఆనందంగా ఉంది. 1.25 లక్షల మందికి అన్నప్రసాదాన్ని ఈ వంటశాల ద్వారా అందించవచ్చు. 18 వేల మందికి అరగంటలో ఒక రకం వంటకాన్ని ఈ కిచెన్ ద్వారా అందించవచ్చు. వెంగమాంబ, అక్షయ, వకుళమాత వంటశాలలతో 3 లక్షల మందికి అన్నప్రసాదం అందించవచ్చు. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సేవలందించేలా ఆధునిక కిచెన్ లు ఏర్పాటు చేశాం.

శ్రీవారి ప్రసాదాల నాణ్యతలో రాజీపడం. ముడిసరుకుల నుండి ప్రసాదం బయటకు వచ్చేవరకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. వెంకటేశ్వరస్వామి లడ్డు ప్రపంచంలో ఎవరూ ఎక్కడా తయారు చేయలేకపోయారు...దీనికి పేటెంట్ కూడా ఉంది. పవిత్రమైన శ్రీవారి లడ్డు, జిలేబీ, మైసూర్ పాక్, వడకు ప్రత్యేకత ఉంది.' అని అన్నారు.

### భక్తుల అభిప్రాయాలకు అనుగుణంగా సేవలు

'టీటీడీలో ప్రక్షాళన ప్రారంభించాం...రాబోయే రోజుల్లో భక్తుల నుండి అభిప్రాయం తీసుకుంటాం. గ్రీనరీ ప్రస్తుతం 72 శాతం ఉంది...దీన్ని 90 శాతానికి తీసుకెళ్లే అవకాశం ఉంది. బయోడైవర్సిటీకి చర్యలు తీసుకోవడంతో పాటు ప్రశాంత వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం. భక్తులకు దివ్య క్షేత్రంగా తిరుమల ఎప్పుడూ ఉంటుంది.

భక్తుల మనోభావాలకు, సాంప్రదాయాలకు అనుగుణంగా తిరుమలలో ప్రసాదం ఉంటుంది. శ్రీవారి సేవకులకు కూడా కెపాసిటీ బిల్డింగ్ చేస్తాం. తిరుమలలో మళ్లీ పూర్వవైభవం తీసుకొస్తాం. దివ్య క్షేత్రం పవిత్రతకు భంగం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నుండి టీటీడీ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం.

లడ్డు ప్రసాదంతో పాటు, అన్నప్రసాదం, ఇతర ప్రసాదాల్లో రాబోయే రోజుల్లో పరీక్షలు ఉంటాయి. నేను నిద్ర లేచిన సమయంలోనైనా, నాకు కష్టం వచ్చిన ప్రతిసారి వెంకటేశ్వరున్ని తలచుకుంటాను. తిరుమల కొండపై పని చేసేవారు, కొండకు వచ్చేవారు పవిత్రంగా ఉండాలి. ప్రపంచంలో ఉండే హిందువుల మనోభావాలకు ఈ తిరుమల కేంద్ర బిందువు...ఆ ఎకో సిస్టం కాపాడతాం. ఎన్టీఆర్ హయాంలో అన్నదానం ప్రారంభమైంది...ఏ ప్రాంతంలో లేని విధంగా ఒక దేవుడి సన్నిధిలో అన్నదానం జరుగుతోంది.

నాడు రెండు,మూడు వేల మందితో ప్రారంభమై నేడు 3 లక్షల మందికి అన్నదానం జరుగుతోంది. అన్నదానం, ప్రాణదానం కార్యక్రమాలను మరింత స్ట్రీమ్ లైన్ చేస్తాం. క్యూ మేనేజ్ మెంట్ కూడా సరిగా చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చాం. పరిశుభ్రత, ప్రసాదం నాణ్యత, మేనేజ్ మెంట్ లో కూడా మార్పు వచ్చింది. దీంతో భక్తులు హర్షిస్తున్నారు." అని సీఎం అన్నారు.

## కాకా.. పేదోళ్ల ధైర్యం

**మొదటి పేజీ తరువాయి..**

కాకా ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత మనపై ఉంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల్లో కాకా కుటుంబ సభ్యుల పాత్ర క్రియాశీలకంగా ఉండాలన్నది పార్టీ ఆలోచన.

మూసీ పరివాహక ప్రాంతాలకు ఒకటే విజ్ఞప్తి చేస్తున్నా. ప్రభుత్వం మిమ్మల్ని అనాథలను చేయదు.. మీకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసే బాధ్యత ప్రభుత్వానిది. మూసీ రివర్ బెడ్, బఫర్ జోన్ లో ఉన్నవారిని ప్రభుత్వం ఆదుకుంటుంది. రెచ్చగొట్టే వారి మాటలు నమ్మొద్దు... ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ముందుకు వెళుతుంది. ఫామ్ హౌస్‌లను కాపాడుకునేందుకు పేదల ముసుగు







అడ్డు పెట్టుకునే వారి మాటలు వినొద్దు. ఈ వేదికగా పేదలకు ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్న. మీ మంచి కోసమే ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలు ఆందోళనకు గురికావద్దు.

మూసీ పరివాహక పేదలను ఆదుకునేందుకు రూ.10వేల కోట్లు ఖర్చు చేయడానికైనా సిద్ధంగా ఉంది.ఈటల, కేటీఆర్, హరీష్ కు సూచన చేస్తున్నా. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను ఎలా ఆదుకుందామో సూచనలు ఇవ్వండి. మా ప్రభుత్వానికి ఎవరిపై కోపం లేదు.ప్రజలకు మేలు చేయడమే మా ప్రభుత్వ ఎజెండా.

నరేంద్ర మోదీ సబర్మతీ నదిని అభివృద్ధి చేస్తే చప్పట్లు కొట్టి గొప్పలు చెబుతున్నారు. మరి సబర్మతిలా మూసీని అభివృద్ధి చేస్తే వచ్చిన ఇబ్బంది ఏమిటి? కాకా స్ఫూర్తితో పేదలకు మెరుగైన వసతులు కల్పిద్దాం. కేసీఆర్, కేటీఆర్ కు నిజంగా పేదలపై ప్రేమ ఉంటే ఫామ్ హౌస్ లో కొంత భూమిని పేదలకు దానం చేయండి. మీరు ఫామ్ హౌజుల్లో జమీందారుల్లా బతుకుతారు... పేదలు మాత్రం మూసీ ముంపులో బతకాలా?

అవసరమైతే మలక్పేట్ రేస్ కోర్టును, అంబర్ పేట్ పోలీస్ ఆకాడమీని హైదరాబాద్ బయటకు తరలించి పేదలకు ఇండ్లు కట్టిద్దాం. పేదోళ్లకు ఏం చేద్దామో ఆలోచన చేద్దాం ముందుకు రండి. మీ ఆస్తులు ఇవ్వకపోయినా పరవాలేదు.. మీ అనుభవంతో ఏం చేద్దామో చెప్పండి. అంతే కానీ.. ప్రభుత్వం ఏం చేసినా కాలకేయ ముఠాలా అడ్డుపడటం సరికాదు.

ఐదేళ్లలో వాళ్లు చేసిన రుణమాఫీ కేవలం రూ.11వేల కోట్లు.. నెలరోజుల్లో మేం రూ.18వేల కోట్లు రైతు రుణమాఫీ చేసాం. దయచేసి రైతులెవరూ రోడ్డెక్కొద్దు.. సమస్య ఉంటే కలెక్టర్ ను కలవండి. సోషల్ మీడియాతో అధికారంలోకి వస్తామని కొందరు కలలు కంటున్నారు. సోషల్ మీడియాతో అధికారంలోకి రావడం కాదు.. వాళ్లు చర్లపల్లి జైలుకు వెళ్లడం ఖాయం.

## సమంత సరే.. జిత్వానీ జైలు సంగతేంటి?

**మొదటి పేజీ తరువాయి..**

మూసుకున్నారు? జగన్‌ను చూస్తే ఫ్యాంట్లు ఎందుకు తడిపేసుకున్నారు? బడా హీరోల బాక్సులు బద్దలవుతాయన్న భయమా? జిత్వానీకి ఒక న్యాయం- నాగార్జునకు మరో న్యాయమా? వాటీజ్ దిస్ నాన్సెన్స్? అసలు సినీ ఇండస్ట్రీ పెద్దలు కళ్లున్న ధృతరాష్ట్రులా?.. ఇదీ ఇప్పుడు సినీ పరిశ్రమ తీరుపై, సినీ 'నెటిజనం' విమర్శనాస్త్రాలు.

తన ఎన్ కన్వెన్షన్ రక్షణ కోసం నాగార్జున ఫ్యామిలీ అనైతిక వ్యవహార తీరుపై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యల రగడ-చర్చ ఇంకా కొనసాగుతోంది. ఈ చర్చ సినీ పెద్దల ధృతరాష్ట్ర ప్రేమ దిశగా సాగుతోంది.

నాగార్జున ఫ్యామిలీపైమంత్రి సురేఖ చేసిన ఆరోపణలను.. జూనియర్ ఎన్టీఆర్, రోజా, ప్రకాష్‌రాజ్, పోసాని, రాంగోపాల్‌వర్మ తదితరులు ఖండించారు. వీరిలో అందరికంటే మంత్రి వ్యాఖ్యలపై జూనియర్ ఎన్టీఆరే ఎక్కువగా బాధపడిపోయారు. అయితే జూనియర్ ఎన్టీఆర్ స్పందనపై.. టీడీపీ సోషల్‌మీడియా సైనికులు, ఘాటైన పదజాలంతో వాతలు పెడుతూనే ఉన్నారు.

అయితే ఇప్పుడు సినిమాలను ప్రేమించే సినీ నెటిజన్లు రంగంలోకి దిగి.. తెలుగు సినీ పెద్దల తీరును వాషింగ్‌పౌడర్ నిర్మాతో, బ్రష్ పెట్టి మరీ కడిగేస్తున్నారు. సమంతను అవమానించారని కొందరు.. నాగార్జున ఫ్యామిలీపై కొండా సురేఖ తప్పుడు ఆరోపణలు చేశారని మరికొందరు.. టన్నుల కొద్దీ కారుస్తున్న కన్నీరును, సినీ నెటిజన్లు తుప్పు వదిలేలా కడిగిపారేస్తున్నారు.

ఈ సందర్భంగా ముంబయి నటి జిత్వానీని తెరపైకి తీసుకువస్తున్నారు. జిత్వానీని జగన్ సర్కారు ముంబయి నుంచి చెరబట్టి.. బెజవాడకు తీసుకువచ్చి, జైల్లో వేసిన ఘటనను, నాగార్జున ఎపిసోడ్ లో గుర్తు చేస్తున్నారు. జిత్వానీని అరెస్టు చేసినప్పుడు మౌనంగా ఉన్న తెలుగు పెద్దలను ప్రశ్నిస్తున్నారు. ఫలితంగా సినీ పెద్దలు ఆత్మరక్షణలో పడటం అనివార్యంగా మారింది.

జిత్వానీ కూడా సినీ నటే కదా? మరి ఆనాడు జగన్ ప్రభుత్వం ఆమెను అన్యాయంగా అరెస్టు చేసి జైల్లో వేసినప్పుడు ఈ ఎన్టీఆర్.. ఈ పోసాని.. ఈ ప్రకాష్‌రాజ్.. ఈ రోజా ఎక్కడ ఉన్నారు? గుడ్డిగుర్రానికి పళ్లు తోముతున్నారా? అప్పుడు జగన్ ప్రభుత్వ చర్యను ఖండించి, జిత్వానీకి తెలుగు పరిశ్రమ ఎందుకు మద్దతుగా నిలవలేదు? అప్పుడు ఇంత ధైర్యంగా ఎందుకు ట్వీట్లు





చేయలేదు? జగన్‌ను చూస్తే ఫ్యాంట్లు ఎందుకు త డిపేసుకున్నారు? మీ బాక్సులు బద్దలుకొడతారని భయపడ్డారా? మరి నాగార్జునను మంత్రి వ్యక్తిగతంగా అంటే మీకెందుకు ఉలుకు? అంత ఐక్యత జిత్వానీ అరెస్టు అప్పుడు ఏమైంది? అంటూ సినీ నెటిజన్లు.. తెలుగుసినీ పెద్దలపై, సోషల్‌మీడియాలో ఒంటికాలితో లేస్తున్నారు.

పోనీ జిత్వానీ అరెస్టు విషయం, అప్పట్లో బయటకు తెలియదనుకున్నప్పటికీ.. నెల క్రితం వెలుగులోకి వచ్చిన తర్వాత కూడా, ఎందుకు ఖండించలేదంటూ ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. తనను ఏపీ ఐపిఎస్ అధికారులు.. ఏవిధంగా హింసించారో స్వయంగా మీడియాకు వెల్లడించడమే కాకుండా, పోలీసులకు ఫిర్యాదు చేసిన వైనం మీడియాలో ప్రముఖంగా వచ్చింది. అయినప్పటికీ ఎన్టీఆర్, ప్రకాష్‌రాజ్, రాంగోపాల్‌వర్మ, రోజా, పోసాని ఖండించకపోవడాన్ని సినీ అభిమానులు తూర్పార పడుతున్నారు. తమ ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు.

కాగా తాజాగా నాగార్జున ఫ్యామిలీకి, సినిమా పెద్దలు మద్దతుగా నిలిచిన నేపథ్యంలో.. హటాత్తుగా జిత్వానీ అరెస్టు అంశంపై 'వ్యూహాత్మక మౌనవ్రత' వ్యవహారం, సినీ పెద్దలకు ఇరకాటంగా పరిణమించింది. దీనిపై సోషల్‌మీడియా వేదికగా.. సినీ అభిమానులు సంధిస్తున్న ప్రశ్నాస్త్రాలకు, సినిమా పెద్దలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. దానితో నాగార్జున అంశంపై అత్యుత్సాహం ప్రదర్శించిన వారంతా ఇప్పుడు జిత్వానీ అరెస్టుపై మౌనానికి కారణమేమిటో స్పందించాల్సిన అనివార్య పరిస్థితి.

మరి దీనిపై తెలుగు సినిమా సోషలిస్టు తమ్మారెడ్డి భరద్వాజ, జగన్ వీరభక్తుడు పోసాని, జగన్ పదవి ఇచ్చిన అలీ, జగన్ కళ్లలో మెరుపుల కోసం సదా పరితపించే రాంగోపాల్‌వర్మ, మహిళలకు అన్యాయం జరిగితే గన్ కంటే జగన్ ముందొస్తారన్న రోజక్క.. సినీ రంగ వ్యవహారంపై చురుకుగా ఉండే శివాజీ, నిజాలు నిర్భయంగా మాట్లాడే నిర్మాత నట్టికుమార్ ఎలా స్పందిస్తారో చూడాలి.

ఎలాగూ ఇలాంటి ప్రశ్నలు వేసే ధైర్యం, సినిమా జర్నలిస్టులకు సహజంగా ఉండదు. ఒకవేళ ప్రశ్నిస్తే సదరు జర్నలిస్టును మళ్లీ ఏ ప్రెస్‌మీట్లకూ పిలవరన్నది బహిరంగమే. సినిమా జర్నలిస్టులలో సగంమంది హీరోలు, నిర్మాతలకు పీఆర్వోలే. జర్నలిస్టులతో సినీ పెద్దలు పెద్దగా మాట్లాడే ధైర్యం చేయరు. కాబట్టి జిత్వానీ అరెస్టుపై తమ మౌనానికి కారణాలను సినీ పెద్దలు, ఎక్స్ వేదికగా ట్వీట్ చేయాల్సిందే. మరి అంత దమ్ము వారికి ఉందా?

జనం గుండె చప్పుడు

# మహానాడు

3

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 06, అక్టోబర్ 2024 ||


**వరదల్లో మృతి చెందిన గోపి నాయక్ కుటుంబానికి పరిహారంగా మంజూరు అయిన ఐదు లక్షల రూపాయల చెక్కును వారికి అందించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్**



# సీఎం రేవంత్ చొరవతో స్వదేశానికి నిర్మల్ జిల్లా వాసి!

- ఎడారిలో ఒంటెల కాపరిగా నరకం
- రక్షించాలని సెల్ఫీ వీడియో
- తెలంగాణ సర్కారుకు బాధితుడు రాథోడ్ నాందేవ్ కృతజ్ఞతలు

**హైదరాబాద్, మహానాడు:** కువైట్ – సౌదీ అరేబియా సరిహద్దుల్లోని ఎడారిలో ఒంటెల కాపరిగా కష్టాలు అనుభవించిన నిర్మల్ జిల్లావాసి రాథోడ్ నాందేవ్ సీఎం రేవంత్ రెడ్డి చొరవతో ఇటీవల రియాద్ నుంచి హైదరాబాద్ కు క్షేమంగా చేరుకున్నాడు. నిర్మల్ జిల్లా ముధోల్ మండలం రూవి గ్రామానికి చెందిన రాథోడ్ నాందేవ్ అనే గిరిజనుడు ఇంటిపని వీసాపై కువైట్ వెళ్లాడు. అరబ్బు యజమాని అతన్ని కువైట్ నుంచి అక్రమంగా సౌదీకి తరలించి ఒంటెల కాపరి పని చేయించాడు. యజ మాని హింసను తట్టుకోలేకపోతున్నానని, నిత్యం నరకం అనుభవిస్తు న్నానని, ఎడారి నుంచి నన్ను రక్షించండి అంటూ రాథోడ్ నాందేవ్ ఆగస్టులో సీఎం రేవంత్ రెడ్డిని వేడుకుంటూ కన్నీరుమున్నీరుగా విలపిస్తూ పంపిన ఒక సెల్ఫీ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది.

సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ జీఏడీ ఎన్నారై శాఖ అధికారులు కువైట్, సౌదీ అరేబియా రెండు దేశాల్లోని ఇండియన్ ఎంబసీలతో, అక్కడి సామాజిక సేవకులతో, ఢిల్లీలోని విదేశాంగ శాఖతో సమన్వయం చేసి నాందేవ్ ను రక్షించి స్వదేశానికి వచ్చేలా చేశారు. ఈ సందర్భంగా మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ఈరవత్రి, కాంగ్రెస్ ఎన్నారై సెల్ నాయకులు మంద భీంరెడ్డి, చెన్నమనేని శ్రీనివాస రావు, స్వదేశ్ పరికిపండ్ల, నంగి దేవేందర్ లతో పాటు గల్ఫ్ బాధితుడు రాథోడ్ నాందేవ్ తన కుటుంబ సభ్యులతో శనివారం ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.





# టీడీపీ అంటే బీసీల పార్టీ అని మరోసారి నిరూపణ

- 'దర్శి' ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

**విజయవాడ, మహానాడు:** తెలుగుదేశం పార్టీ(టీడీపీ) అంటే బీసీల పార్టీ అని మరోసారి నిరూపణ అయిందని పార్టీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. విజయవాడలో శనివారం ప్రకాశం జిల్లా పార్టీ అధ్యక్షుడు, బీసీ సంఘం నేత నూకసాని బాలాజీ ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గొట్టిపాటి లక్ష్మి, లలిత్ సాగర్ లు పాల్గొని నూకసాని బాలాజీని అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తొలి కార్పొరేషన్‌ల నియామకంలో పార్టీ కోసం నిరంతరం పనిచేసి, కమిట్మెంట్ ఉన్న లీడర్‌గా నాయకుడు నూకసాని బాలాజీకి టూరిజం కార్పొరేషన్ చైర్మన్‌గా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నియమించడం జిల్లా అభివృద్ధికి ఒక మైలురాయిగా చెప్పవచ్చు. జిల్లాపై సమగ్ర అవగాహన ఉన్న ఒక మంచి నేత బాలాజీ అని, ప్రభుత్వపరంగా, కార్పొరేషన్ పరంగా దర్శి ప్రాంతా అభివృద్ధికి కృషి చేస్తారని ప్రగాఢ నమ్మకం ఉందని పేర్కొన్నారు. దర్శి ప్రాంతంలో తెలుగుదేశం శ్రేణులు, పార్టీ కుటుంబ సభ్యులు బాలాజీ కి పెద్ద ఎత్తున అభినందనలు తెలియజేయడం చూస్తేనే ఆయన బీసీ నాయకునిగా ప్రజా సేవకునిగా ఆయనకున్న ఆదరణ అర్థమవుతుందన్నారు.

# 'శాప్' కార్యకలాపాలన్నీ ప్రజల్లోకి వెళ్లాలి

- ఎప్పటికప్పుడు క్రీడాకారులకు అప్డేట్స్ ఇవ్వాలి
- అధికారులకు శాప్ చైర్మన్ రవినాయుడు సూచన

**విజయవాడ, మహానాడు:** ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ(శాప్) నిర్వహించే పనులన్నీ ప్రజల్లోకి వెళ్లాలని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. విజయవాడలోని శాప్ కార్యాలయంలో శాప్ ఎండీ పీఎస్ గిరీషాను శనివారం ఆయన కలిశారు. తొలుత శాప్ ఎండీ గిరీషా శాప్ కార్యాలయంలోని అధికారులను, సిబ్బందిని శాప్ చైర్మన్ కు పరిచయం చేశారు. అనంతరం శాప్ చేపట్టిన పనులన్నిటినీ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ రూపంలో ఎండీ గిరీషా చైర్మన్ రవినాయుడుకి వివరించారు.

శాప్ విధుల నిర్వహణ, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీల పనితీరు, శాప్ ఉద్యోగుల పనితీరు, క్రీడా స్థలాలు, స్కూల్ గ్రౌండ్స్, క్రీడాకారులకు కావాల్సిన సదుపాయాలు, శాప్ ఫండ్స్, క్రీడా పాలసీలు, జీవోలు, రెసిడెన్షియల్ అకాడమీలు, స్పోర్ట్స్ హాస్టళ్లు, అడ్మినిస్ట్రేషన్, కొచింగ్ స్టాఫ్, స్పోర్ట్స్ అసోసియేషన్లు, స్పోర్ట్స్ కోటా అడ్మిషన్లు, రిక్రూటుమెంట్లు, క్రీడా ప్రోత్సాహకాలు, ఇన్వెస్ట్‌మెంట్లు, ఫైనాన్షియల్ అసిస్టెన్స్, ఖేలో ఇండియా వర్క్స్, పెండింగ్ వర్క్స్, స్టేడియంల అభివృద్ధి, క్రీడాకారుల సమస్యలు, శాప్ లోని లోటుపాట్లపై ఆయన సమీక్షించారు.




ఈ సందర్భంగా శాప్ చైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ(శాప్)లో చేసిన పనులు, ప్రస్తుతం చేస్తున్న పనులు, రానున్న కాలంలో చేయబోయే పనులు సైతం ప్రజలకు ఎప్పటికప్పుడు చేరాలన్నారు. క్రీడాకారులు, ప్రజలకు శాప్ గతంలా కాకుండా జవాబుదారీతనంతో పని చేస్తుందనేది తెలియాలన్నారు.

క్రీడారంగానికి కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, గత ప్రభుత్వ పొరపాట్లను సరిదిద్దుతూ శాప్ ను ముందుకు తీసుకెళ్తానన్నారు. ముఖ్యంగా శాప్ వెబ్ సైటును డెవలప్ చేసి ఎప్పటికప్పుడు క్రీడాకారులకు అప్డేట్స్ ఇవ్వాలన్నారు. టెక్నాలజీని వాడుకుని పనిచేస్తే శాప్ మరింత పారదర్శకంగా పనిచేస్తుందన్నారు. అనంతరం శాప్ ఎండీ మాట్లాడుతూ సమీక్షించిన ప్రతీ అంశంపై, చైర్మన్ సూచనలను అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టీ.ఎస్.ఓ రమణమ్మ, ఈఈ సిద్ధయ్య, ఎస్వోలు మహేష్, కోటేశ్వరరావు, సురేంద్ర, ఐటీ ఇంజనీర్ కిషోర్, సూపరింటెండెంట్లు మల్లీశ్వరి, వేణు తదితరులు పాల్గొన్నారు.

# వీఐపీ దర్శన పాస్‌ల జారీకి ప్రత్యేక సమన్వయ అధికారులు

- జిల్లా కలెక్టర్ డా. జి.సృజన

**విజయవాడ, మహానాడు:**

దశరా శరన్నవరాత్రుల్లో ఇంద్రకీలాద్రికి వచ్చే సామాన్య భక్తులందరికీ సులువుగా అమ్మవారి దర్శనం కల్పించడం, అనధికార దర్శనాలతో భక్తులకు ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వీఐపీ దర్శనాలకు ప్రత్యేక యాప్ అందుబాటులోకి తేవడం జరిగిందని, పాసుల జారీకి ప్రత్యేకంగా



సమన్వయ అధికారులను నియమించినట్లు జిల్లా కలెక్టర్ డా.జి.సృజన శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో కోటా ప్రకారం 21 కేటగిరీల్లో వీఐపీ పాస్‌లు జారీచేయడం జరుగుతోందన్నారు. ఒక్కో కేటగిరీకి సంబంధించి పాస్‌ల కోసం సమన్వయ అధికారులను సంప్రదించాల్సి ఉంటుందని సూచించారు.

వీఐపీలు అందరికీ దర్శనం పాసులు మాత్రమే మంజూరు చేయడం జరుగుతుందని.. ఎలాంటి వాహనాల పాసులు జారీ చేయడం జరగదని తెలిపారు. వీఐపీ దర్శనం పాస్ లు ఉన్నవారు పున్నమి ఘాట్ వద్దకు చేరుకుని, అక్కడి నుంచి దేవాలయం వారు ఏర్పాటు చేసిన కార్లలో మాత్రమే కొండపైకి చేరుకోవాల్సి ఉంటుందన్నారు. కొండపై ట్రాఫిక్ ఇబ్బంది తలెత్తకుండా ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం చేసిన ఈ ఏర్పాట్లు సజావుగా కొనసాగేందుకు సహకరించాలని కలెక్టర్ కోరారు.

# పాతబస్తీలోని భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆలయం దగ్గర భక్తి శ్రద్ధలతో బతుకమ్మ వేడుకలు


**– బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి**

**హైదరాబాద్, మహానాడు:** భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో పాతబస్తీలోని భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆలయం దగ్గర నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు వివిధ జిల్లాల నుంచి పెద్దఎత్తున తరలివచ్చిన ఆడబిడ్డలు, యువతులందరికీ హృదయపూర్వక ధన్యావాదాలు తెలియజేస్తున్నాం. బతుకమ్మ వేడుకలను సజావుగా నిర్వహించుకునేలా అనుమతి ఇచ్చిన ఉన్నత న్యాయస్థానానికి (హైకోర్టు), రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా, భారీ వర్షంలోనూ వేడుకలను కవర్ చేసేందుకు వచ్చిన మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో పాతబస్తీలో ప్రశాంత వాతావరణంలో, అత్యంత భక్తి శ్రద్ధలతో బతుకమ్మ వేడుకలు జరుపుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం అడుగడుగునా అడ్డంకులు సృష్టించి, ద్వేషం చూపించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. పోలీసు వ్యవస్థ ఎంఐఎం చేతిలో కీలుబొమ్మగా మారిందనడానికి ఇదే నిదర్శనం. మహిళలకు అలవిగాని హామీలిచ్చి, వారి ఓట్లతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు ఆడబిడ్డలు ఘనంగా జరుపుకునే బతుకమ్మ వేడుకలను పక్కనపెట్టడం తెలంగాణ సంస్కృతిని, మహిళాలోకాన్ని అవమానించడమే.

హైకోర్టు ఉత్తర్వులను సాకుగా చూపి, రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ వేడుకలు నిర్వహించుకోకుండా ఆంక్షలు విధించడం దుర్మార్గమైన చర్య. తెలంగాణ పోరాట చరిత్రను తప్పుదోవ పట్టించేలా, సంస్కృతిని కించపర్చేలా కుట్ర జరుగుతోంది. అసలు హిందూ పండుగలంటే ఎందుకింత కడుపు మంటనో స్పష్టం చేయాలి. పాతబస్తీ పాకిస్తాన్ లోనో, బంగ్లాదేశ్ లోనే లేదనే విషయం గుర్తెరగాలని హెచ్చరిస్తున్నాం. నిరంకుశ నిజాం వారసత్వ ఎంఐఎంకు భయపడి కాంగ్రెస్ పార్టీ హిందువులపై, తెలంగాణ సంస్కృతిపై విషం చిమ్ముతోంది. నాటి నిజాం పాలనలో నలిగిపోయిన తెలంగాణ గ్రామీణ సమాజంలో మహిళల బతుకులు దుర్భరంగా ఉండేవి.. వారి అకృత్యాలకు నలిగిపోయిన వారిని, ఎదురుతిరిగి వీరోచిత పోరాటం చేసిన మహిళలకు ప్రతీకగా పూలను పేర్చి వేడుకలు జరుపుకుంటాం. అయితే ఆనాడు నిజాం పాలన తరహాలోనే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఐఎం పార్టీకి తొత్తులుగా మారి బతుకమ్మ పండుగపై ద్వేషం చూపించడాన్ని తెలంగాణ సమాజం ఏమాత్రం సహించదు అని హెచ్చరిస్తున్నాం. ఇప్పటికైనా బతుకమ్మ పండుగను గౌరవించి, ఆడబిడ్డలను గౌరవించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచిస్తున్నాం. లేదంటే నాటి నిజాంకు పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టక తప్పదని హెచ్చరిస్తున్నాం.

కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ఆడబిడ్డలంటే, మహిళల పండుగలంటే అలుసు. మహిళలపై వివక్ష చూపుతూ వారిపై అనుచితంగా దూషించడం ఆ పార్టీ నాయకులకు పరిపాటిగా మారింది. మొన్నటికి మొన్న బీజేపీ హిమాచల్ ప్రదేశ్ మండి ఎంపీ, బాలీవుడ్ సినీ నటి కంగనా రనౌత్ గారిపై ఖైరతాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ గారు అనుచిత వ్యాఖ్యలు చేసి దూషించారు. సినీ ప్రముఖులపై, నటి వ్యక్తిగత జీవితంపై కాంగ్రెస్ మహిళా ఎమ్మెల్యే దురుసు భాష, విమర్శలు.. ఇలా అనేక రకాలుగా మహిళలను చిన్నచూపు చూస్తూ అవమానాలకు గురిచేస్తున్నారు. ఇటువంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇంత జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా మౌనం వహించడం తగదు. మహిళలను అవమానిస్తే, హిందూ పండుగలపై విద్వేషం కక్కితే తీవ్ర పరిణామాలుంటాయని భారతీయ జనతా పార్టీ హెచ్చరిస్తోంది.





# ఆకాశంలో అరుదైన అద్భుతం.. మళ్లీ 80 ఏళ్ల తర్వాతే!

ఆకాశంలో కొన్ని కొన్నిసార్లు అద్భుతాలు జరుగుతుంటాయి. ఈ నేపథ్యంలో మరికొన్ని రోజుల్లో ఆకాశంలో అరుదైన దృశ్యం ఆవిష్కృతం కానుంది. ఇక ఆకాశంలో తోకచుక్కలు(comets) కనిపించడం మామూలు విషయమే అయినప్పటికీ ఈ నెల 10న అత్యంత అరుదైన తోక చుక్క కనిపించనుందని ఖగోళ పరిశోధకులు చెబుతున్నారు. సుచిన్‌షాన్–అట్లాస్ అనే తోకచుక్క భూమికి 44 మిలియన్ మైళ్ల దూరం నుంచి వెళ్లనుందని నాసా వెల్లడించింది. 2023లో సూర్యుడికి అత్యంత సమీపంగా ప్రయాణించినపుడు దీన్ని తొలిసారి గుర్తించామని పేర్కొంది.



ఈనెల 9–10 తేదీల మధ్య స్పష్టంగా కనిపించే అవకాశం ఉందని వివరించింది. ఈ తోకచుక్క భూమి సమీపానికి (Earth is near) మళ్లీ వచ్చేది మరో 80 సంవత్సరాల తర్వాతే అని ఖగోళ శాస్త్రవేత్త (Astronomers)లు అంటున్నారు. దీంతో మన జీవిత కాలంలో అత్యంత అరుదుగా వచ్చే ఈ అద్భుత దృశ్యాన్ని చూడాలని అందరూ వెయిట్ చేస్తారు. ఈ క్రమంలో ప్రపంచంలో ఏ మూలన ఉన్నా కూడా ఈ తోకచుక్కను ఎలాంటి పరికరాల అవసరం లేకుండానే నేరుగా మన కళ్ళతో చూడొచ్చని ఖగోళ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ నెల 10న ఆకాశంలో ఈ అరుదైన తోకచుక్క కనువిందు చేయనుంది.

జనం గుండె చప్పుడు
# మహానాడు
4
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 06, అక్టోబర్ 2024 ||

# వైసీపీ హయాంలో భూవివాదాలు అధికం

◆ బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్య నారాయణ రాజు




**విజయవాడ,మహానాడు:**
బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించే వారధి కార్యక్రమం లో వైసీపీ హయాంలో భూవివాదాల సమస్యలపై వినతులు అధికంగా వస్తున్నాయి. వారధిలో వినతులను బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేటుకూరి సూర్య నారాయణ రాజు స్వీకరించారు. అనేక ప్రాంతాల్లో వైసీపీ నేతలు భూకబ్జాలకు పాల్పడ్డారని ఆనాటి బాదితులు న్యాయం చేయాలని వినతి పత్రాలు సమర్పించారని సూర్య నారాయణ రాజు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేత జూపూడి రంగరాజు, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమార స్వామి, వారధి సమన్వయ కర్త కిలారు దిలీప్ తదితరులు పాల్గొన్నారు



ఏపీఐఐసీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మంతెన రామరాజుకు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి




ఏపీ మారిటైం బోర్డ్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన దామచర్ల సత్యనారాయణ (సత్య)కు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి



ఏపీఐఐసీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించినమంతెన రాంబాబు రాజు (రామ రాజు)ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర.



వరల్డ్ స్కేట్ గేమ్స్‌లో కాంస్యం సాధించిన ఆర్యాణిను అభినందించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి




ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఏపీ టీడీసీ చైర్మన్‌గా డా.నూకసాని బాలాజీ వేద పండితుల ఆశీర్వచనాలతో పండుగ వాతావరణం మధ్య బాధ్యతలు స్వీకరించారు.



ఏపీఐఐసి చైర్మన్గా ఈ రోజు ప్రమాణస్వీకారం చేసిన మంతెన రామరాజుని మంగళగిరిలో కలిసి అభినందించాను.

విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణం రాజుకు వేద పండితుల ఆశీర్వాదం








# మున్సిపల్ పనితీరులో మార్పు అవసరం

◆ డంపింగ్ యార్డ్ పరిష్కారానికి 15 రోజుల్లో చర్యలు
◆ పారిశుద్ధ్య పనులను మరింత వేగవంతం
◆ నీటి కులాయిల అవసరాలపై సర్వే చేయించండి
◆ తెనాలి మున్సిపాలిటీ రివ్యూ మీటింగ్‌లో కేంద్ర మంత్రి పెమ్మసాని

**గుంటూరు, మహానాడు:**
ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారు. డాగ్స్(కుక్కలు) సర్జరీలు, పారిశుద్ధ్య సమస్యల పరిష్కారం, నీటి కులాయిల ఏర్పాటు, డంపింగ్ యార్డ్ తొలగింపు తదితరాలపై అధికారులకు నిర్దేశించిన సమయంలో పరిష్కారాలు చూపాలని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.

సివిల్ సప్లై మంత్రి నాదెండ్ల మనోహర్, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌తో కలిసి పెమ్మసాని తెనాలి మున్సిపాలిటీ అధికారులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో భాగంగా పట్టణంలోని పారిశుద్ధ్య సమస్యలు, డ్రైనేజీ ఇబ్బందులు తదితరాల వివరాలను పెమ్మసాని కమిషనర్‌ను అడిగి తెలుసుకున్నారు.

గుంతలు పడ్డ రోడ్డు మరమ్మతు పనులకు టెండర్లు పిలిచి, 15 రోజుల్లో పట్టణంలోని గుంతలు పూడ్చాలని మున్సిపల్ కమిషనర్, అధికారులకు పెమ్మసాని ఆదేశించారు. అలాగే పట్టణంలో నీటి కుళాయిల అవసరం ఎంతమందికి ఉందనేది తెలుసుకునే విధంగా ఒక సర్వే నిర్వహించి వీలైనంత త్వరగా నీటి కుళాయిలను అందజేయాలని సూచించారు.

## ప్రమాద భరితంగా డంపింగ్ యార్డ్

తెనాలి పట్టణ శివారులోని డంపింగ్ యార్డ్ కు ఆనుకొని, రహదారికి పక్కనే కొబ్బరి బొండాలు పడేస్తున్నారు. అవి రోడ్లపై కి జారడం వల్ల వాహనదారులు పలు ప్రమాదాలకు గురవుతున్నారు. ఎవరికైనా ప్రాణాల మీదకు వచ్చేదాకా చూస్తుండకూడదని, తక్షణమే టెండర్లు ఖరారు చేసి డంపింగ్ యార్డ్ ను, కొబ్బరి బొండాలను మరో ప్రాంతానికి తరలించాలని ఆదేశించారు.

## ప్రభుత్వ ఇతర శాఖల తో రివ్యూ

నియోజకవర్గానికి సంబంధించిన అగ్రికల్చర్, ఆర్ డ బ్ల్యూ ఎస్, ఇరిగేషన్, ఎడ్యుకేషన్, ఐసిడిఎస్, ఎన్ ఆర్ ఈ జీ ఎస్, హౌసింగ్ తదితర శాఖలకు సంబంధించిన అధికారులతోనూ పెమ్మసాని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు.ద

ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు, తదితర సమస్యలపై అధికారులను వివరాలు అడిగారు.

అయితే, పూర్తి వివరాలు అందుబాటు లేవని అధికారులు చెప్పగా వీలైనంత త్వరగా ఆ డేటాను అందజేస్తే నిధులను సేకరించి త్వరితగతిన మరుగుదొడ్లు ఇతర సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తామని పెమ్మసాని వివరించారు.

అనంతరం నియోజకవర్గంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అందజేసే సంక్షేమ పథకాలు, నిధులు తదితరాలను అందజేసేలా ప్రయత్నిస్తామని ఈ నేపథ్యంలోనే ఈ సమీక్ష సమావేశాన్ని నిర్వహించామని విలేకరులకు పెమ్మసాని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని గారితో పాటు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, కలెక్టర్ ఎస్, నాగలక్ష్మి, సబ్ కలెక్టర్ సంజయ్ సింహ, తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీని రాజకీయ కేంద్రంగా మార్చిన జగన్ బావమరిది!

◆ చంద్రబాబుపై రాళ్లు వేసిన వారినే నెత్తిన పెట్టుకుంటున్నారంటూ టీడీపీ నేతల ఫిర్యాదు
◆ పనులు చేయకుండానే లక్షలు కొట్టేసిన వైసీపీ నేతపై చర్యలకు వినతి
◆ భూ కబ్జాలు.. ఆన్ లైన్ సమస్యలపై పోటెత్తిన భూ బాధితులు
◆ సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సాయం, ఉద్యోగాలు, పింఛన్‌లతో పాటు పలు సమస్యలపై పోటెత్తి అర్జీదారులు

**మంగళగిరి, మహానాడు:**
కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డిల బావమరిది ప్రొఫెసర్ సురేంద్రనాథ్ రెడ్డి యోగివేమన విశ్వవిద్యాలయాన్ని తన చెప్పుచేతల్లో పెట్టుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరించారని.. విశ్వవిద్యాలయంలో వైసీపీకి అనుకూలమైన వ్యక్తులను నియమించుకుని అవినీతి అక్రమాలు, అనైతిక కార్యక్రమాలకు పాల్పడ్డారని.. గత ప్రభుత్వం అండతో వారి అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని.. వారు ఆడిందే ఆట.. పాడిందే



పాటగా చట్టాలను నిబంధనలను తుంగలో తొక్కి.. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్, డైలీవేజెస్ ఇతర బోధనేతర ఉద్యోగాల్లో రిజర్వేషన్ పాటించకుండా.. అక్రమాలకు తెరలేపారని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి వి. గంగా సురేష్ శనివారం ఇక్కడి తెలుగుదేశం పార్టీ (టీడీపీ)కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలను కలిసి ఫిర్యాదు చేశారు. విద్యాలయాలను రాజకీయాలకు అతీతంగా తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా వినతులు స్వీకరించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లాశ్రీనివాసరావు, శ్రీరామ్ చిన్నబాబులు సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని విద్యార్థి సంఘ సభ్యులకు హామీ ఇచ్చారు. సమస్యలపై వచ్చిన ఇతర అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు.

- గత వైసీపీ పార్టీతో అంటకాగి.. ఆ పార్టీ కోసం పోస్టల్ ఓట్లను కూడా వైసీపీకి వేయించిన అధికారులను వెనకేసుకు రావడం.. టీడీపీ అధినేత చంద్రబాబు యర్రగొండపాలెం పర్యటనకు వచ్చినప్పుడు ఆయనపై రాళ్లు వేయించిన వారిని నేడు నెత్తిన పెట్టుకోవడం వలన యర్రగొండపాలెం నియోజకవర్గంలో టీడీపీ క్యాడర్ పూర్తిగా నష్టపోతుందని దీన్ని పార్టీ పెద్దలు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని నియోజకవర్గం నుండి వచ్చిన పలువురు టీడీపీ నేతలు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు.
- అనంతపురం జిల్లా గుంతకల్లు మండలం నెలిగాంట్ గ్రామానికి చెందిన. ఎస్. శ్రీనివాసులు విజ్ఞప్తి చేస్తూ.. వైసీపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పి. జయరామరెడ్డి పనులు చేయకుండా లక్షల్లో డబ్బులు దోచుకున్నారని.. మంచినీటి బోర్లు వేయకుండా, ట్యాంకర్లతో నీటిని సరఫరా చేయకుండా చేసినట్టు చూపించి డబ్బులు మింగారని విచారించి చర్యలు తీసుకోవాలని నేతలకు ఫిర్యాదు చేశారు.
- తాము ఉపాధి కోసం ఊరువిడిచి వెళితే వచ్చేసరికి తమ తండ్రి తమకు ఇంటికోసం ఇచ్చిన స్థలాన్ని ఆక్రమించారని.. ఆక్రమణదారుల నుండి తమ స్థలాన్ని విడిపించి న్యాయం చేయాలని కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం మధిరపాడు గ్రామానికి చెందిన దొరగుడి ప్రభుదాసు నేతలకు విన్నవించుకున్నారు.
- ఎమ్మార్వో, వీఆర్వోలు ఎటువంటి విచారణ జరపకుండాపై అధికారులకు తప్పుడు నివేదికలు ఇచ్చి తమకు అన్యాయం చేశారని.. సర్వేనెంబర్ లు మార్చి మోసం చేశారని.. తప్పుడు పనులు చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని చిత్తూరు జల్లా వీకోట మండలం మద్దిరాళ్లగ్రామానికి చెందిన నారాయణ స్వామి గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు.
- అనంతపురం మండలం సంగమేశ్వరకాలనీకి చెందిన చింతా నారాయణ విజ్ఞప్తి చేస్తూ.. శంకర పెద్దన్న అనే వ్యక్తి తమ భూమికి గవర్నమెంట్ సర్వేయర్ తో సర్వేచేయించి రాళ్లు పాతిస్తామని చెప్పడంతో అతనికి రూ. 40,000 ఇచ్చామని.. తీరా చూస్తే.. దొంగ సర్వే చేసి దొంగ పత్రాలు ఇచ్చి పోయారని తమకు డబ్బులు ఇప్పించి న్యాయం చేయాలని వేడుకున్నారు.
- కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం లద్దిపల్లె గ్రామానికి చెందిన మాల వరాదమ్మ విజ్ఞప్తి చేస్తూ.. 2011 లో ప్రభుత్వం ద్వారా పట్టా పొంది ఇప్పటికి తమ స్వాధీనంలో ఉన్న భూమిని తమదంటూ.. ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన సురేష్ తమను బెదిరిస్తునారని తమకు న్యాయం చేయాలని ఆమె విజ్ఞప్తి చేసింది.
- తన భర్త చనిపోయారని.. తన పేరు గుమ్మడి సుశీలమ్మని తనది గుంటూరు జిల్లా చుండూరు మండలం దున్దిపాలెం గ్రామమని.. తన భర్త పేరున మంజూరైన ఇంటి స్థలాన్ని తన పేరుమీద మార్చమంటే వీఆర్వో బట్టు బాలశౌరి రూ. లక్ష రూపాయలు లంచం డిమాండ్ చేస్తున్నారని తనకు న్యాయం చేయాలని ఆమె నేతల ముందు ఆవేదన వ్యక్తం చేశారు.
- కోర్టు ఆర్డర్ ఇచ్చినా కూడా అధికారులు తన ప్లాట్ ఎక్కడ ఉందో చూపించమంటే పట్టించుకోవడంలేదని ఎమ్మార్వో ఆఫీసు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని నంద్యాల జిల్లా నందికొట్కూరుకు చెందిన ఎస్. వైజుల్లా నేతల మందు ఆవేదన వ్యక్తం చేశారు.
- పుంగనూరులో జరిగిన గొడవల్లో తాను టీడీపీ కార్యకర్తనని తనపై అక్రమ కేసులు బనాయించారని అదే సమయంలో తన



భార్యను ఆసుపత్రిలో చేర్పించగా ఆపరేషన్ సక్రమంగా చేయకపోవడంతో ఉన్న చూపు కూడా పోయిందని. తన భార్యకు మళ్లీ ఆపరేషన్ చేయాలని ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని పుంగనూరు మండల పుంగనూరుకు చెందిన యం. నాగరాజు నేతలకు విజ్ఞప్తి చేశారు.
- నూజివీడు మండలం మీర్జాపురం పంచాయతీ కంద్రిక గొల్ల గూడెం గ్రామానికి చెందిన పలువురు ఉపాధి కూలీలు విజ్ఞప్తి చేస్తూ.. మీర్జాపురం ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న బొమ్మనబోయిన విమలాదేవి తన విధి నిర్వహణలో అవకతవకలకు పాల్పడిన రూ.6,35,969 లను వెంటనే రికవరీ చేసి కూలీలకు అందచేయాలని వారు అర్జీ ఇచ్చారు.
- అనంతపురం జిల్లా బెళుగుప్ప మండలం గంగవరం గ్రామానికి చెందిన చింబిలి శ్రీకాంత్ విజ్ఞప్తి చేస్తూ.. గత ప్రభుత్వంలో ఆపార్టీ నేతల ఒత్తిడి మేరకు తహశీల్దార్ సుమతి తమకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా వన్‌బీ అడంగల్ ను తొలగించి తమ భూమిని అరుణమ్మ భర్త ఎర్రిస్వామి పేరుపైకి మార్చి తమకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.
- భూమి తమదే అని కోర్టు నుండి ఆర్డర్ వచ్చిందని.. దాంతో









తాము భూమిని సాగుచేసుకుంటుంటే. వైసీపీ నేతల అండతో తమను భూమిలోకి వెళ్లనివ్వడంలేదని దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని తమకు న్యాయం చేయాలని గురజాలకు చెందిన ఉన్నం నాగేశ్వరరావు నేతల ముందు



ఆవేదన వ్యక్తం చేశారు.
- ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 60 ఏళ్ళ నుండి 62 సంవత్సారాలకు పెంచాలని పి. గుర్రయ్య నేతలను కలిసి అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.
- వికలాంగ పింఛన్‌లు.. నూతన రేషన్ కార్డులు, చదువుకోసం ఆర్థిక సాయం, కారుణ్య నియామకాలు, సంఘీక సంక్షేమ హాస్టళ్ల ఏర్పాటు, గ్రామాల్లో మౌలిక వసతులు, ఉద్యోగాలు, కమ్యూనిటీ భవనాలు, గత టీడీపీ ప్రభుత్వంలో పనిచేసిన బిల్లులు వాటి పరిష్కారాల కోసం పెద్ద సంఖ్యలో వచ్చిన అర్జీలను నేతలు స్వీకరించి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

5

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 06, అక్టోబర్ 2024 ‖



## సాతులూరులో రూ.1.20 కోట్లతో అభివృద్ధి పనులు



**సాతులూరు, మహానాడు:** నాదెండ్ల మండలం, సాతులూరు గ్రామంలో రూ.1.20 కోట్లతో రోడ్లు, సైడ్ డ్రైన్స్‌కు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను శనివారం నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణ దేవరాయలు, చిలకలూరిపేట శాసన సభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు నిర్వహించారు. గ్రామంలో రూ. 40 లక్షలతో రోడ్లు, రూ. 80 లక్షలతో రోడ్లు, డ్రైన్స్ నిర్మించనున్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండింటికి ప్రాధాన్యం ఇస్తూ కూటమి ప్రభుత్వ పాలన ఉంటుందని వారు పేర్కొన్నారు.





## సేవా దృక్పథం కలిగిన వ్యక్తులను
# కమిటీలో వేసుకోండి

- కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

**తెనాలి, మహానాడు:** ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ (హెచ్‌డిఎస్)లో సేవా దృక్పథం కలిగిన వ్యక్తులను చేర్చుకుంటే ఆసుపత్రి అభివృద్ధితోపాటు




పేదలకు గొప్ప వైద్య సేవలు అందుతాయని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కమిటీకి సూచించారు. ఆసుపత్రి అధికారులతో మంత్రి శనివారం సమావేశమై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఏమన్నారంటే.. ఆసుపత్రి నిర్వహణ బాగుంది. ప్రభుత్వ ఆసుపత్రికి ఏమి కావాలన్న తమ దృష్టికి తీసుకురావాలి.. తన వంతు సహాయం ఎంత వరకు చేయగలనో అంతా చేస్తాను. ఆసుపత్రిలో కొన్ని పరికరాలు కావాలని అధికారులు చెప్పారు. అవి మీరూ ప్రభుత్వం దృష్టిలో పెట్టండని, తాను కూడా తన ద్వారా దాతలు ద్వారా ఎంతవరకు తీసుకు రాగాలనో అంతవరకు చేస్తా.. వైద్యులు సమయ పాలన పాటిస్తూ రోగుల పట్ల అంకితభావంతో ఉంటే వారు కూడా ధైర్యంగా ఉంటారు. ఆసుపత్రికి తన వంతుగా ఉడతా భక్తి సాయం చేస్తా... మరొకసారి ఆసుపత్రిని సందర్శిస్తాను. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, సబ్ కలెక్టర్ సంజయ్ సింహ, ఆసుపత్రికి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మూసీ వెనక దాక్కున్న ముసుగు దొంగ ఎవరు?

- మూసీ బ్యూటిఫికేషన్ పేరిట రూ. 1,500,000,000 కోట్ల లూటిఫికేషన్ కి తెరతీసిన ఘనుడు ఎవరు?
- రేవంత్ ప్రభుత్వంపై కేటీఆర్ ప్రశ్నల వర్షం

**హైదరాబాద్,మహానాడు:**

"మూసీ వెనక దాక్కున్న ముసుగు దొంగ ఎవరు? రైతు రుణమాఫీ ఎగ్గొట్టి, మూసీలో మురికి రాజకీయాలు చేస్తున్న మురికి దొంగ ఎవరు? రైతు బంధు ఎగ్గొట్టి, మూసీ పేదల ఉసురు పోసుకుంటున్న



దుర్మార్గుడు ఎవరు? మహిళలకు వంద రోజుల్లోనే నెలకు 2,500 ఇస్తా అని చెప్పి తప్పించుకు తిరుగుతున్న మోసగాడు ఎవరు? అవ్వ, తాతలకు నెలకు 4,000 ఇస్తా అని చెప్పి ఎగ్గొట్టిన నయవంచకుడు ఎవరు? ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం ఇస్తా అని మాట తప్పిన దగావీరుడు ఎవరు? మూసీ బ్యూటిఫికేషన్ పేరిట రూ. 1,500,000,000 కోట్ల లూటిఫికేషన్ కి తెరతీసిన ఘనుడు ఎవరు? " అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా రేవంత్ ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు.

బతుకమ్మ అంటే గిట్టదా.. పట్టదా ఈ ముఖ్యమంత్రికి? ఆడబిడ్డల వేడుకకు ఏర్పాట్లు చేయడానికి మనసురావట్లేదా? పండుగపూట కూడా పల్లెలను పరిశుభ్రంగా వుంచలేరా? చెత్తా చెదారం మధ్య మురికి కంపులో మన అక్కా చెల్లెళ్లు బతుకమ్మ ఆడుకోవాల్నా? బ్లీచింగ్ పౌడర్ కొనడానికి.. చెరువు కట్టమీద లైట్లు పెట్టడానికి పైసల్లేని పరిస్థితులు దాపురించాయి పంచాయతీల్లో! రాష్ట్ర పండుగను నిర్వహించుకునేందుకు నిధుల్లేని దౌర్భాగ్యం ఎందుకొచ్చింది? తెలంగాణ అస్తిత్వ సంబురంపై ఎందుకింత నిర్లక్ష్యం? ప్రకృతిని పూజించే విశిష్ట పండుగను.. స్వచ్ఛమైన పరిసరాల్లో జరుపుకునే భాగ్యం కూడా లేదా మహిళలకు? బతుకమ్మ చీరలను రద్దు చేసారు. ఇప్పుడు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా చేసుకోవాల్సిన అవసరం లేదని చెబుతున్నారా? అని కేటీఆర్ ప్రశ్నించారు.

రైతు రుణమాఫీని ఎగ్గొట్టిన ప్రభుత్వం. మూసీలో మురికి రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. రైతు రుణమాఫీ పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, రైతులను మోసం చేస్తోందని అన్నారు.




## కూటమి ప్రభుత్వంలో 203 సంస్థలకు ఏపీఐఐసీ భూ కేటాయింపులు శుభపరిణామం

- ఏపీఐఐసీ, మారిటైం బోర్డు నూతన ఛైర్మన్లను అభినందించిన హోంమంత్రి అనిత
- బాధ్యతలను స్వీకరించిన మంతెన రామరాజు, దామచర్ల సత్యలను సత్కరించిన హోం మంత్రి

**అమరావతి,మహానాడు:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక వివిధ జిల్లాల పారిశ్రామిక పార్కుల్లో 203 సంస్థలకు ఏపీఐఐసీ భూములను కేటాయించడం శుభపరిణామమని హోం మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. భూముల కేటాయింపులు జరిగిన పరిశ్రమల ద్వారా రూ.2,349.86 కోట్ల పెట్టుబడులు, 4,300 మంది యువతకు ఉద్యోగాలు రానున్నాయని ఆమె స్పష్టం చేశారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన మంతెన రాంబాబు (రామ)రాజును హోంమంత్రి అనిత అభినందించారు. మారిటైం బోర్డు కార్యాలయ సమీపంలోని రాయల్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన ఏపీఎంబీ ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ (సత్య) ప్రమాణస్వీకార కార్యక్రమానికి సైతం ఆమె హాజరయ్యారు.

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏపీఐఐసీ, ఏపీ మారిటైం బోర్డు నూతన ఛైర్మన్ల ప్రమాణ స్వీకారం సందర్భంగా హోం మంత్రి వారిని సత్కరించి అభినందనలు తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పరిశ్రమల ఏర్పాటు, పోర్టుల అభివృద్ధితో రాష్ట్ర యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు అందించాలని హోం మంత్రి అనిత ఆకాంక్షించారు.

బిగ్ భారత్ క్రికెట్ లీగ్ లోగో, పోస్టర్ ఆవిష్కరించిన ఏసీఏ అధ్యక్షుడు,ఎం.పి. కేశినేని శివనాథ్






## వచ్చే ఏడాది జూన్ నాటికి కొత్త టెర్మినల్

- ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)
- క్యాబ్ సర్వీస్, బస్సు సర్వీస్ పెంచాలని సూచన
- విమానాశ్రయంలో ఎయిర్ పోర్ట్ అడ్వైజరీ కమిటీ సమావేశం

**విజయవాడ,మహానాడు:**

ఎయిర్ పోర్ట్‌లో కొత్త టెర్మినల్ నిర్మాణానికి సంబంధించి 2025 జనవరి నాటికి కాంక్రీట్ పనులు పూర్తి అవుతాయి. అనంతరం ఇతర పనులు పూర్తి చేసి జూన్ నాటికి నూతన టెర్మినల్ భవనాన్ని అందుబాటులోకి తీసుకువస్తామని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ చెప్పారు.

గన్నవరంలోని విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో శనివారం ఎయిర్ పోర్ట్ అడ్వైజరీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏఏసీ ఛైర్మన్ ఎంపి వల్లభనేని బాలశౌరితో కలిసి ఏఏసీ వైస్‌ఛైర్మన్ ఎంపి కేశినేని శివనాథ్ పాల్గొన్నారు.

ఈ సమావేశంలో ప్రయాణీకుల అవసరాల దృష్టిలో పెట్టుకుని కల్పించాల్సిన సదుపాయాలతో పాటు ముఖ్యంగా కొత్త టెర్మినల్ నిర్మాణం పనులు మరింత వేగవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.పనుల్లో మరింత పురోగతి సాధించేలా ప్రతివారం రివ్యూ మీటింగ్ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు.




## ఎన్డీయే సర్కారు పాలనలో ఆర్టీసీకి మంచిరోజులు!

- కార్మికుల సమస్యలు తెలిసిన కొనకళ్ల సారథ్యంలో సంస్థ బలోపేతం
- 'మహిళలకు ఉచిత బస్సు' అమలుకు ప్రభుత్వం సమాయత్తం
- రాష్ట్ర మైన్స్ జియాలజీ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ, మహానాడు:**

ఎన్డీయే ప్రభుత్వ పాలనలో ఏపీఎస్ ఆర్టీసీకి మంచి రోజులు వచ్చాయని.. కార్మికుల సమస్యలు తెలిసిన కొనకళ్ల నారాయణరావు సారథ్యంలో ఆర్టీసీ సంస్థ మరింత బలోపేతం అవుతుందని రాష్ట్ర మైన్స్ జియాలజీ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆశాభావం వ్యక్తం చేశారు. కొనకళ్ల నారాయణరావు ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శనివారం విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో అభినందనసభ నిర్వహించారు. మంత్రి కొల్లు రవీంద్ర ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడిగా రెండు పర్యాయాలు సేవలందించిన కొనకళ్ల నారాయణరావు రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు.

పార్లమెంటులో రాష్ట్ర విభజన బిల్లును ఆమోదించే సమయంలో రాష్ట్రం కోసం పరితపించి గుండెపోటుతో స్పృహ తప్పిపడిపోయిన వ్యక్తి కొనకళ్ల నారాయణరావు అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తెలిపారు. గత ప్రభుత్వం విలీనం పేరుతో ఆర్టీసీ సంస్థను నష్టాలబాట పట్టించిందని, కార్మికుల సమస్యలపై నిర్లక్ష్యం వహించిందన్నారు. సీఎం చంద్రబాబు నమ్మకంతో కొనకళ్లకు ఆర్టీసీ బాధ్యతలు అప్పగించారన్నారు. కొనకళ్ల సారథ్యంలో అతిపెద్ద ప్రభుత్వ సంస్థ అయిన ఆర్టీసీ అభివృద్ధి పథంలో పయనిస్తుందని చెప్పడంలో అతిశయోక్తిలేదన్నారు.

ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని అమలు చేసేందుకు సీఎం చంద్రబాబు కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. ఎలక్ట్రానిక్ బస్సుల వల్ల సంస్థకు నష్టం తగ్గుతుందని, ఆర్టీసీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదాయం పెంచుతామన్నారు. ఆర్టీసీకి ప్రయాణికులు ఎంత ముఖ్యమో, సంస్థలో పనిచేసే కార్మికులు శ్రేయస్సు కూడా అంతే ముఖ్యమన్నారు. ఆర్టీసీ కార్మిక సంఘాలకు అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవంతో కార్మికుల, ఉద్యోగుల సమస్యలపై పూర్తి అవగాహన ఉందన్నారు. ప్రజలను సురక్షితంగా, సౌలభ్యంగా గమ్యస్థానాలకు చేర్చే ఏపీఎస్ ఆర్టీసీ బాధ్యతలను తనకు అప్పగించారని, ముఖ్యమంత్రి నమ్మకాన్ని నిలబెడుతూ ఆర్టీసీని లాభాలబాట పట్టించేందుకు కృషి చేస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, కేశినేని శివనాథ్(చిన్ని), ఎమ్మెల్యేలు పితాని సత్య



నారాయణ, వెనిగండ్ల రాము, యలమంచిలి సత్యనారాయణ చౌదరి(సుజనా చౌదరి), బోడె ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, పంచకర్ల రమేష్ బాబు, కామినేని శ్రీనివాస్, కాగిత కృష్ణ ప్రసాద్, మండలి బుద్ధ ప్రసాద్, తెనాలి శ్రావణ్ కుమార్, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రామారావు తదితరులు పాల్గొన్నారు.



## సాహిత్యానికి భారతీయ సంస్కృతిలో సమున్నత స్థానం!

- అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

**ఏలూరు, మహానాడు:** సాహిత్యానికి భారతీయ సంస్కృతిలో సమున్నత స్థానం ఉందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శనివారం ఏలూరు పట్టణంలోని రామకృష్ణాపురంలో సాహిత్య మండలి, కేవీఎస్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో సాహిత్య మండలి, పుల్లాభొట్ల శ్రీరామమూర్తి ప్రాంగణంలో అంబికా రామచంద్రరావు- అనసూయమ్మ సాహిత్య వేదికపై శరన్నవరాత్రుల సాహిత్య ఉత్సవం-కేవీ సత్యనారాయణ సాహిత్య పురస్కార సభ జరిగింది.

ముఖ్యఅతిథిగా మాజీ ఉప సభాపతి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ విచ్చేశారు. నాట్యాచార్య గండికోట రాజేష్ శిష్య బృందంచే స్వాగత నృత్యాంజలి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అష్టావధానంలో అవధానిగా విశాఖ నుంచి శతావధాని డాక్టర్ తాతా సందీప్ శర్మ, సంధాన కర్తగా రాజమహేంద్రవరం నుంచి పద్య కళాతపస్వి ఆచార్య డాక్టర్ ధూళిపాళ మహాదేవమణి విచ్చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ కేవీ సత్యనారాయణ సాహిత్య ప్రతిభా పురస్కారాలను ప్రదానం చేసి అవధానులను, పృచ్ఛకులను ఘనంగా సత్కరించారు. అనంతరం ముఖ్య అతిథి బుద్ధప్రసాద్‌ను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ ఛైర్మన్‌గా విజయవాడ ఆటోనగర్‌లోని టూరిజం భవన్‌లో శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించిన నూకసాని బాలాజీని గురజాల శాసన సభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు, కంచేటి శివ అభినందించారు.



## సుప్రీంకోర్టు మీద నమ్మకం లేని వ్యక్తి జగన్!

- ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు విమర్శ

**సాతులూరు, మహానాడు:** దేవుడి మీదే కాదు. దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుపై కూడా నమ్మకం, గౌరవం లేని రీతిలో జగన్ ప్రవర్తిస్తున్న తీరు విచిత్రం ఉందని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ(టీడీపీ) చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. తిరుమల లడ్డూ వివాదంలో సుప్రీం కోర్టు స్వతం త్ర దర్యాప్తునకు ఆదేశించి... ఏర్పాటు చేస్తామన్న ప్రత్యేక సిట్‌పైనా జగన్ రెడ్డి, అతడి బ్లూ మీడియా, సోషల్ మీడియాలో చేస్తున్న దుష్ప్రచారాలే అందుకు కారణం అన్నారు. సిట్టూ లేదు బిట్టూ లేదంటున్న జగన్ అతడి గ్యాంగ్ విపరీత ధోరణలు చూస్తే లడ్డూ వివాదంపై దర్యాప్తు కూడా తమకే అప్పగిస్తే తప్ప వాళ్లెవరూ శాంతించేలా లేరంటూ ఎద్దేవా చేశారు.



నాదెండ్ల మండలం సాతులూరులో శనివారం ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలతో కలిసి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు రూ.కోటి విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. బీసీ కాలనీ, ఎస్సీ కాలనీ, శివాలయం బజార్, మెయిన్ రోడ్, ఓసీ కాలనీలో సీసీ రహదారులు, మురుగుకాల్వలు, కల్వర్టల నిర్మాణ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరించారు. స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని వారిద్దరూ అధికారులకు సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన తిరుమల లడ్డూ అవినీతితో అడ్డంగా దొరికిన దొంగలు జగన్ ముఠా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

6

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ॥ ఆదివారం 06, అక్టోబర్ 2024 ॥



## తిరుమలలో వకుళమాత సెంట్రలైజ్డ్ కిచెన్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
























జనం గుండె చప్పుడు

# మహానాడు

7

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 06, అక్టోబర్ 2024 ‖








విజయవాడ నందు నూతనంగా నియమించిన APIIC ఛైర్మన్ మంతిన రామరాజుని, SAAP ఛైర్మన్‌గా నియమించిన రవి నాయుడుని మరియు 20 సూత్రాల అమలు ఛైర్మన్‌గా నియమించిన లంకా దినకర్‌ని అభినందించి శుభాకాంక్షలు తెలియజేసిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు నియోజకవర్గ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు.

## రాజకీయాలకు దగ్గుబాటి గుడ్‌బై!

**కారంచేడు, మహానాడు:** రాజకీయాలకు భారతీయ జనతా పార్టీ(బీజేపీ) రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి భర్త, సీనియర్ రాజకీయ నాయకుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావు గుడ్‌బై చెప్పారు. ఈ మేరకు ఆయన బాపట్ల జిల్లా, కారంచేడులో ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రాజకీయంగా ఇదే తన చివరి ప్రసంగమని, మిగతా జీవితాన్ని పుస్తకాలు రాసుకుంటూ గడిపేస్తానని తెలిపారు. కోట్లు ఖర్చు చేసి గెలిచినా ప్రజల నుంచి చీత్కారాలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.



కారంచేడులో జరిగిన ఓ కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, పురందేశ్వరి, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావుతో కలిసి పాల్గొన్న వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాజకీయాలు పూర్తిగా డబ్బు మయంగా మారిపోయాయని వ్యాఖ్యనించారు.

ఓడరేవులో ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు చీరాల ఎమ్మెల్యే కొండయ్య గజ ఈతగాళ్లను ఏర్పాటు చేసి వారికి జీతాలు చెల్లించేలా రిసార్ట్స్ వాళ్లతో మాట్లాడారని, కానీ, కొండయ్య డబ్బులు వసూలు చేస్తున్నారని వార్తలు రాశారని పేర్కొన్నారు.

వరద బాధితులకు సాయం చేసేందుకు వైశ్య కమ్యూనిటీ నుంచి విరాళాలు సేకరించే సమయంలోనూ ఇలాంటి వార్తలే రాశారని తెలిపారు. డబ్బులు ఖర్చు చేసి రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు సేవ చేద్దామన్నా ఆరోపణలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.





## ఏపీ మారిటైమ్ బోర్డు ఛైర్మన్‌గా దామచర్ల సత్యనారాయణ బాధ్యతల స్వీకరణ

**మంగళగిరి, మహానాడు:** మంగళగిరి పట్టణంలోని ఐ.హెచ్.సి కార్పొరేట్ భవనం రెండో అంతస్తులో ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు కార్యాలయంలో శనివారం మారిటైమ్ బోర్డు ఛైర్మన్‌గా దామచర్ల సత్య



నారాయణ (సత్య) బాధ్యతలు స్వీకరించారు. మొదటిగా కుటుంబ సభ్యులతో పూజలు నిర్వహించి, మధ్యాహ్నం 12:36 నిమిషాలకు అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, మైన్స్ , మినరల్స్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, గిద్దలూరు శాసన సభ్యుడు ముత్తముల అశోక్ రెడ్డి, సంతనూతలాడు శాసన సభ్యుడు బీఎన్ విజయ్ కుమార్ సత్యకుకి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఛైర్మన్ సత్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నాపై నమ్మకం ఉంచి ఛైర్మన్‌గా అవకాశం కల్పించడం చాలా సంతోషంగా ఉందని, పోర్టు, హార్బర్స్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు.



## పారిశ్రామిక అభివృద్ధికి కృషి

### - ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మంతెన రామరాజు

**మంగళగిరి, మహానాడు:** గత ప్రభుత్వ పరిపాలనలో రాష్ట్రంలో ఎలాంటి పరిశ్రమలు అభివృద్ధి నోచుకోలేదని మంతెన రామరాజు ఆవేదన వ్యక్తం చేశారు. 2014 -19 తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రపంచ దేశాల్లోని పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ఛైర్మన్ గా మంతెన రామరాజు మంగళగిరి ఆటోనగర్ లోని ఏపీ ఐఐసి భవన్ ప్రత్యేక పూజలు చేసి, బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ కు మంతెన రామరాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రపంచ దేశాల్లో ఉన్న పారిశ్రామికవేత్తలతో చర్చించి రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టేలా కృషి చేస్తున్నట్టు చెప్పారు.

## 'హిందూ బోర్డు' కోసం గతంలోనే గళం విప్పా!

- కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ధార్మిక సంస్థ లేదు
- పవన్ కల్యాణ్ వ్యాఖ్యలకు కొనసాగింపుగా టీడీపీ, జనసేన ఎంపీలంతా గళాన్ని వినిపించాలి
- సుప్రీం కోర్టులో విజయ్ పాల్ తరపున అభిషేక్ మను సింఘ్వి వాదనలు
- ఒక అప్పియరెన్స్‌కు రూ. 30 లక్షలఫీజు తీసుకున్న న్యాయవాది మను సింఘ్వి
- నేనొక రాజకీయ నాయకుడిని కావడం వల్లే నిబంధనల ప్రకారం కేసు విచారణ... అందుకే ఆలస్యం
- ఉండి శాసన సభ్యుడు రఘురామకృష్ణంరాజు

**ఉండి, మహానాడు:** హిందూ బోర్డు ఏర్పాటు చేయాలని మూడున్నర ఏళ్ల క్రితమే పార్లమెంటులో తాను గళాన్ని వినిపించానని ఉండి శాసన సభ్యుడు రఘురామకృష్ణంరాజు తెలిపారు. సనాతన ధర్మం గురించి తిరుపతి వేదికగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భక్తావేశంతో అద్భుతంగా ప్రసంగించారని ఆయన కితాబు ఇచ్చారు. ముస్లిం, క్రిస్టియన్ వంటి మైనార్టీల హక్కుల పరిరక్షణ కోసం బోర్డులు ఉన్నట్టుగానే, హిందువుల హక్కుల పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ధార్మిక సంస్థ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను సభ దృష్టికి తీసుకు వచ్చానన్నారు .ఉండి నియోజకవర్గ కేంద్రంలో రఘురామకృష్ణం రాజు మీడియా ప్రతినిధులతో మాట్లాడారు.

హిందువుల హక్కుల పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ధార్మిక సంస్థను ఏర్పాటు చేయాలని పార్లమెంటులో పట్టుబట్టినట్టు తెలిపారు. ఇప్పుడు పవన్ కల్యాణ్ కూడా ఇదే అంశంపై మాట్లాడారు కాబట్టి, తెలుగుదేశం పార్టీ, జనసేన ఎంపీలంతా కలిసి హిందూ ధార్మిక సంస్థ ఏర్పాటు ఆవశ్యకత గురించి పార్లమెంటులో గట్టిగా తమ గళాన్ని వినిపించాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఈ అంశంపై ఇప్పటికే ఉపముఖ్యమంత్రి పవన్ మాట్లాడి ఉండి ఉంటారనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. పవన్ కల్యాణ్ ఒకవైపు తాను సనాతన ధర్మాన్ని పాటిస్తానని పేర్కొంటూనే మరొకవైపు అన్య మతాలను గౌరవిస్తానని చెప్పడం అందరూ స్వాగతించే అంశమని రఘురామకృష్ణం రాజు తెలిపారు.

### పవన్ కల్యాణ్ ప్రకటనను స్వాగతించాల్సిందే....

నా మతాన్ని ప్రేమిస్తాను... అన్య మతాన్ని గౌరవిస్తానని తిరుపతి వేదికగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన ప్రకటనను ప్రతి ఒక్కరూ స్వాగతించాల్సిందేనని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. ఇదే విషయాన్ని నేను నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో 100 సార్లకు పైగా చెప్పి ఉంటానని పేర్కొన్నారు. సనాతన స్వదేశీ సేన వ్యవస్థాపక అధ్యక్షుడిగా ఈ మాట చెప్పానన్నారు. సేన ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దేవాలయాలను సందర్శించాలని భావించినప్పటికీ, అప్పుడు రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా, నాపై విధించిన అనధికారిక రాష్ట్ర బహిష్కరణ నేపథ్యంలో సందర్శించలేకపోయానని తెలిపారు. అప్పటి నా వాదనకు ఇప్పుడు పవన్ సంప్రదాయ సనాతన వాదనకు పర్ఫెక్ట్ మ్యాచ్ అవుతుందన్నారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తూనే నిజమైన హిందువు అయితే తన మతాన్ని ప్రేమించాలని, అన్య మతాలను ద్వేషించకుండా, గౌరవించాలన్నారు.

### సుప్రీంకోర్టు తీర్పు అమోఘం...

తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు అద్భుతంగా ఉందని రఘురామకృష్ణంరాజు తెలిపారు. ద్విసభ్య ధర్మాసనం ఐదు మంది సభ్యులతో స్వతంత్ర కమిటీ ఏర్పాటు చేసి, విచారణ చేపట్టాలని నిర్ణయించడం అభినందనీయమన్నారు. శ్రీవారి లడ్డూలో కల్తీ అనేది ఏ స్థాయిలో జరిగింది, ఎప్పుడు జరిగింది, అసలు జరిగిందా?, లేదా?? అన్న దానిపై స్వతంత్ర కమిటీ విచారణ జరుపుతుందన్నారు. సుప్రీంకోర్టు తీర్పును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా స్వాగతించారని గుర్తు చేశారు.

సుప్రీంకోర్టును ఆశ్రయించిన వారిలో ఎంపీ సుబ్రహ్మణ్య స్వామి తో పాటు ఆయన మిత్రుడు టీటీడీ మాజీ ఛైర్మన్ సుబ్బారెడ్డి, మరొక పత్రిక సంపాదకుడు ఉన్నారన్నారు. సుబ్బారెడ్డి న్యాయస్థానానికి తన రాజకీయ నేపథ్యం తెలియజేయకుండా, దాచిపెట్టే ప్రయత్నాన్ని చేయగా సాక్షి దినపత్రిక భాషలో చెప్పాలంటే సుప్రీం కోర్టు ఆయనకు అక్షింతలు వేసిందన్నారు. రాజకీయ నాయకులు తమ పూర్తి వివరాలను తెలియజేయకుండా ఇటువంటి వివాదాలను ఎందుకు సృష్టిస్తారని సుప్రీంకోర్టు మందలించిందని పేర్కొన్నారు. లడ్డూ వ్యవహారంపై సుప్రీంకోర్టు స్వతంత్ర కమిటీ ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఇక దానిపై వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు.

### భక్తులకు సౌకర్యాలను మెరుగుపరచండి

తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలను కల్పించాలని రఘురామ కృష్ణంరాజు కోరారు. గతంలో అద్దె



గదుల ధరలను పెంచారన్నారు. అలాగే శ్రీవారికి భక్తులు నిలువు దోపిడీ సమర్పించుకోవడానికి వీలు లేకుండా, కొండపైనే ఉన్న దళారులు భక్తులను దోచేసేవారని నూతన పాలకవర్గం ఏర్పడిన తర్వాత ఈ పరిస్థితిని కట్టడి చేయాలని కోరారు. కాలినడకన కొండకు చేరుకుని భక్తులకు గతంలో 300 రూపాయల టికెట్ ద్వారా నేరుగా దర్శనం కల్పించే వారిని, గత ప్రభుత్వ హయాంలో భక్తులకు ఈ సౌకర్యం లేకుండా చేశారన్నారు.

కరోనా సమయంలో ఎత్తివేసిన ఈ విధానాన్ని తిరిగి ప్రవేశ పెట్టమని భక్తులు కోరితే, చిరుత పులిని సాకుగా చూపెట్టారన్నారు. ప్రజాభీష్టం మేరకు కాలినడకన వచ్చే భక్తులకు నేరుగా శ్రీవారిని దర్శించుకునే సౌకర్యాన్ని కల్పించాలన్నారు. కాలినడకన వచ్చే భక్తులకు నేరుగా దర్శనం కల్పించకపోవడం ఒక విధంగా భక్తులను నిరాశపరచడమే అవుతుందన్నారు. గతంలో ఉన్న విధానాన్ని పునరుద్ధరించి, భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలని రఘురామకృష్ణంరాజు కోరారు. భక్తితో ఎవరైనా భగవంతుడిని దర్శించుకునే అవకాశాన్ని కల్పించాలన్నారు. భగవంతుడిని దర్శించుకోవడానికి భక్తులకు ఆలస్యం అయితే వారికి వసతి సౌకర్యం కల్పించి, భగవత్ దర్శనం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.

### భగవంతుని దరికి భక్తున్ని చేర్చే ప్రభుత్వం ఇది

గత ప్రభుత్వం భగవంతుడి నుంచి భక్తుడిని దూరం చేస్తే... ఈ ప్రభుత్వం భక్తుడిని భగవంతుని దరికి చేర్చేందుకు చర్యలు తీసుకుంటుందని రఘురామకృష్ణంరాజు తెలిపారు. రాబోయే రోజుల్లో కొత్త పాలకవర్గం ఏర్పడిన తర్వాత భక్తులకు మరిన్ని సౌకర్యాలను కల్పిస్తారన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా ఆ ప్రాంతవాసి కావడంతో, సౌకర్యవంతంగా భగవంతుడి దర్శనాన్ని హిందూ భక్తులు చేసుకునే చర్యలను చేపడుతారన్న పూర్తి విశ్వాసం ఉందన్నారు. తిరుమల కొండపై భక్తులను దొంగలను దోచుకోనివ్వరాదని, అలాగే దళారులు కూడా దోచుకోవద్దని హితవు పలికారు. గత ప్రభుత్వ హయాంలో లడ్డూ నాణ్యత పడిపోగా ప్రభుత్వం మారిన వెంటనే నూతన ఈవో, జేఈఓలు వచ్చిన తర్వాత లడ్డూ ప్రసాదం నాణ్యత పెరిగిందని, ఇప్పుడు లడ్డూ కొనుగోలు చేసిప్రసాదాన్ని ఆరగించిన వారు ఎవరైనా చెబుతారన్నారు.

### విజయ్ పాల్ ఇప్పటికైనా పోలీసు విచారణకు హాజరు కావలసిందే..

సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం కస్టోడియల్ టార్చర్ కేసులో విజయ్ పాల్ పోలీసు విచారణకు పూర్తిగా సహకరించాల్సిందేనని రఘు రామ కృష్ణంరాజు తెలిపారు. ఇప్పటికిప్పుడు విజయ్‌పాల్‌ను అరెస్టు చేయకుండా కోర్టు నుంచి రక్షణ పొందినప్పటికీ, అజ్ఞాతం నుంచి బయటకు వచ్చి పోలీసు విచారణకు హాజరు కావాల్సిందేనన్నారు. హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నించి విఫలమైన విజయ్ పాల్, సుప్రీం కోర్టును ఆశ్రయించారని తెలిపారు. సుప్రీం కోర్టులో విజయ్ పాల్ తరపున ప్రముఖ న్యాయవాదులలో ఒకరైన అభిషేక్ మను సింఘ్వి హాజరు కావడం, మరొక సీనియర్ న్యాయవాదిని కూడా వాదనలను వినిపించడానికి ఆయన నియమించుకోవడం చూసి సుప్రీం కోర్టే ఆశ్చర్యపోయిందన్నారు.

విజయ్ పాల్ ఇంత సంపన్నుడన్న సంగతి తనకు తెలియదని రఘు రామ కృష్ణంరాజు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టులో వాదనలను వినిపించడానికి కాంగ్రెస్ ఎంపీ, ప్రముఖ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి 30 లక్షల రూపాయల ఫీజు వసూలు చేస్తారని చెప్పారు. ఒకవేళ ఆయన ఆంధ్ర ప్రదేశ్ న్యాయస్థానానికి హాజరై వాదనలను వినిపించాలంటే కోటి రూపాయలు తీసుకుంటారన్నారు. అభిషేక్ మను సింఘ్వి, ముకుల్ రోహత్గి వంటి ప్రముఖ న్యాయవాదులను సాధారణ వ్యక్తులు ఎవరు తమ తరపున వాదనలను వినిపించడానికి నియమించుకోలేరన్నారు.

కేవలం పారిశ్రామికవేత్తలు మాత్రమే వీరిని హైర్ చేసుకుంటారని చెప్పారు. అటువంటిది ఎస్పీ స్థాయి కంటే తక్కువ స్థాయి కలిగిన ఒక రిటైర్డ్ పోలీసు అధికారి నియమించుకోవడం ఆశ్చర్యాన్ని కలిగించిందన్నారు. అభిషేక్ మను సింఘ్వికి ఫీజు జగన్మోహన్ రెడ్డి చెల్లించి ఉంటాడన్న రఘురామకృష్ణంరాజు, ఒకవేళ నన్ను రక్షించకపోతే మీరంతా అడ్డంగా దొరికిపోతారని విజయ్ పాల్ బెదిరించి ఉంటారన్నారు. అందుకే జగన్మోహన్ రెడ్డి స్వయంగా తానే ఫీజు చెల్లించి ఉంటారని, లేకపోతే ఇతరుల చేత ఇప్పించి ఉంటారని అన్నారు. లేకపోతే విజయ్ పాల్ తరపున అభిషేక్ మను సింఘ్వి ఫ్రీగా వాదనలను వినిపించారని, కనీసం కలవడానికి కూడా టైం ఇవ్వరని తెలిపారు. తెర వెనుక ఉండి అన్నీ నడిపిస్తున్న పీవీ సునీల్ కుమార్, ఏ3 జగన్మోహన్ రెడ్డి లే అభిషేక్ మను సింఘ్వికి డబ్బులు చెల్లించి ఉంటారన్నారు.

### ఇన్నాళ్లు దాగుడుమూతలు ఆడాం... ఇక వచ్చేయ్...అంటారేమో?

ఒక రిటైర్డ్ పోలీస్ అధికారి మూడు నెలలుగా తప్పించుకొని తిరుగుతున్నప్పటికీ, అతడ్ని పట్టుకోలేని పోలీసు డిపార్టుమెంటును చూస్తే సిగ్గేస్తోందని రఘురామ కృష్ణంరాజు అన్నారు. గత ప్రభుత్వ హయాంలో చెడిపోయిన పోలీసు శాఖ ఇంకా బాగుపడలేదన్నారు. ఒక పోలీసు అధికారి అజ్ఞాతంలో ఉంటూ, అన్ని కోర్టులు తిరుగుతున్నప్పటికీ, అతడు దొరకడం లేదని పేర్కొనడం సిగ్గుచేటన్నారు. ఇక ఇప్పుడు విజయ్ పాల్ ను విచారణకు పిలుస్తారేమోనని అనుకుంటున్నట్టు రఘురామకృష్ణం రాజు తెలిపారు.

ఇన్నాళ్లు దాగుడుమూతలాట ఆడాం... ఇక చాలు వచ్చేయ్ అని అంటారేమోనని ఆయన ఎద్దేవా చేశారు. అయినా ఈ కేసు నుంచి ఎవరు తప్పించుకోలేరని రఘురామ కృష్ణంరాజు స్పష్టం చేశారు. ఆధారాలన్నీ చాలా క్లియర్ గా ఉన్నాయని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి కాస్తా ఎక్కువ డబ్బులు ఖర్చు పెట్టినందుకు విజయ్ పాల్ పూర్తి నిజాలను చెప్పడానికి కాసింత టైం పట్టవచ్చునని అన్నారు. ఈ కేసులో విజయ్ పాల్, పీవీ సునీల్ కుమార్, సీతారామాంజనేయులు పాత్ర కచ్చితంగా బయటకు వస్తుందన్నారు.

### ఏ తప్పు చేయకపోతే ముందస్తు బెయిలు కోసం ప్రయత్నం ఎందుకు?

ఒకవేళ ఏ తప్పు చేయకపోతే విజయ్ పాల్ ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేయాల్సిఅవసరం ఏమొచ్చిందని రఘురామ కృష్ణంరాజు ప్రశ్నించారు. అరెస్టు చేస్తారన్న భయంతోనే విజయ్ పాల్ ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారన్నారు. వీరి చరిత్ర చూసి హైకోర్టు పని చూసుకోమ్మందని, దానితో సుప్రీంకోర్టును ఆశ్రయించారన్నారు. సిన్సియర్‌గా ఉద్యోగం చేసిన ఒక పోలీస్ అధికారికి న్యాయవాదికి చెల్లించడానికి 40 లక్షల రూపాయలు ఎక్కడ నుంచి వచ్చాయని ప్రశ్నించారు.

ఒక్క న్యాయవాదినే కాకుండా ఇద్దరు సీనియర్ న్యాయవాదులను నియమించుకోవడం చూసి సుప్రీంకోర్టు ఆశ్చర్యపోయిందన్నారు. గూగుల్ టేక్ అవుట్ ఆధారాలు ఆరు నెలల కంటే ఎక్కువ ఉండవని, ఒకసారి ఇచ్చిన వైద్య నివేదిక మార్చి ఇస్తే వైద్యులుగా సర్టిఫికెట్లు రద్దు అవుతాయని పీవీ సునీల్ కుమార్ బెదిరింపులకు పాల్పడుతూ వేషాలు వేస్తున్నారని రఘురామ కృష్ణంరాజు మండిపడ్డారు.

విజయ్ పాల్ ను విచారణలో భాగంగా అరెస్టు చేయడానికి మళ్లీ సుప్రీం కోర్టును ఆశ్రయిస్తే, అప్పుడు జగన్మోహన్ రెడ్డి దేశంలోనే ముగ్గురు ప్రముఖ న్యాయవాదులను నియమిస్తారేమోనని రఘురామ కృష్ణంరాజు అనుమానాన్ని వ్యక్తం చేశారు. విజయ్ పాల్ దాఖలు చేసిన పిటీషన్ లో నేను కూడా ఇంప్లీడ్ కావచ్చు. కానీ ఇది క్లియర్ కేసు. ఇందులో ఇంప్లీడ్ కావలసిన అవసరమే లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసు పట్ల చిత్తశుద్ధితో ఉంది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం, సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూత్రాను ఈ కేసులో వాదనలను వినిపించడానికి నియమించింది.. అయితే కాదంబరి జత్వానీకి జరిగినంత సత్వర న్యాయం నాకు జరగకపోవచ్చు. కాసింత ఆలస్యం అయినప్పటికీ, ఈ కేసులో నాకు న్యాయం జరుగుతుందన్న పరిపూర్ణ విశ్వాసం ఉంది. నేనొక రాజకీయ నాయకుడిని కాబట్టే అన్నీ నిబంధనల ప్రకారమే చేస్తున్నారు. ఈ విషయాన్ని నేను అర్థం చేసుకున్నాను.. నా అభిమానులు కూడా అర్థం చేసుకోవాలని కోరుతున్నానని రఘురామకృష్ణంరాజు తెలిపారు.

### పవన్ కల్యాణ్ మాటల్లో తప్పేమీ లేదు

తిరుపతి వేదికగా జరిగిన సభలో పవన్ కల్యాణ్ మాట్లాడిన మాటల్లో ఎటువంటి తప్పు లేదని రఘురామకృష్ణం రాజు ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల క్రైస్తవ మతాన్ని ఆచరిస్తుంది...ఇతర మతాలను గౌరవిస్తుంది. కానీ ఈ విషయాన్ని ఆమె ఎక్కడా నేరుగా చెప్పలేదన్నారు. పవన్ కల్యాణ్ తన మనసులో ఉన్న మాట బాహాటంగానే చెప్పారని పేర్కొన్నారు. రాజకీయాలలో ఉన్నవారు తన విశ్వాసం ఇదని బాహాటంగా ఎక్కడా చెప్పరన్నారు. ఎందుకంటే ఆ విశ్వాసం లేని వారు తమకు ఓట్లు వేయరనే భయంతో, చెప్పకుండా ఉంటారన్నారు. కానీ పవన్ కల్యాణ్ కు ఆ భయం లేదని, రాజకీయాలకతీతంగా మాట్లాడిన పవన్ ను అభినందిస్తున్నట్టు రఘురామ కృష్ణంరాజు తెలిపారు. తన మతాన్ని ప్రేమిస్తానని, అన్య మతాలను గౌరవిస్తానని చెప్పారని పేర్కొన్న ఆయన, పవన్ భార్య అన్యమతస్తురాలని గుర్తు చేశారు. మనది లౌకిక దేశమని, మతసామరస్యం ఉండాలన్నారు.

### హిందూమతమే సనాతన ధర్మం

సనాతన ధర్మం అంటే ఏమిటని పవన్ కల్యాణ్ ప్రసంగాన్ని విన్న అనేకమంది తలలను గోక్కున్నారని , హిందూమతమే సనాతన ధర్మం అని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. సనాతన ధర్మం అంటే శాశ్వతమైనదని పేర్కొన్నారు. సనాతన అనే పదం సంస్కృత పదమని తెలిపారు. క్రైస్తవ మతం 2000 సంవత్సరాల క్రితం ఏర్పడితే, ఇస్లాం మతం దాని తర్వాత ఏర్పడిందన్నారు. క్రైస్తవ మతంలో జీసస్ ను మాత్రమే దేవుడుగా అంగీకరిస్తూ ఆయననే ప్రార్థించాలని పేర్కొంటారని, ఇక ఇస్లాం మతం గురించి మహమ్మద్ ప్రవక్త బోధించాడని తెలిపారు. హిందూ మతం ఏ ఒక్క వ్యక్తి నిర్దేశించిన మతం కాదని, హిందూ మతం అంటే ఒక జీవన విధానం అని రఘురామ కృష్ణంరాజు తెలిపారు.

సమాజంలోని మనుషులంతా ఆనందంగా జీవించడానికి ఏర్పాటు చేసుకున్న విధివిధానాల సమాహారమే సనాతన ధర్మం అని పేర్కొన్నారు. తరతరాలుగా, యుగయుగాలుగా పదివేల సంవత్సరాల పూర్వం నుంచి ఈ సనాతన ధర్మాన్ని ప్రజలు ఆచరిస్తున్నారన్నారు. దాన్ని చరిత్ర అని కొంతమంది అంటే, మరి కొంతమంది పురాణం, ఇతిహాసాలు అంటుంటారని తెలిపారు. సనాతన ధర్మానికి చారిత్రక ఆధారాలు ఉన్నాయన్న ఆయన, మనుషులంతా ఒక్కటేనని అందరూ బతకాలి కాబట్టి కులాలు ఏర్పడ్డాయన్నారు. ఎందులోనైనా వెర్రి తలలు ఉన్నట్లే, కులం వల్ల కొంతమందికి జరిగిన అన్యాయాన్ని అంబేద్కర్ అనే మహానుభావుడు రిజర్వేషన్ల ద్వారా సరి చేసే ప్రయత్నం చేశారన్నారు.

### పునర్జన్మపై నమ్మకం ఉండేది హిందూ మతంలోనే...

పునర్జన్మ పై నమ్మకం ఉండేది ఒక హిందూ మతంలోనేనని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. అన్య మతాలలో పునర్జన్మ పై నమ్మకం ఉండదని పేర్కొన్నారు.

పునర్జన్మ, కర్మ సిద్ధాంతం అనేది కేవలం ఒక హిందూ మతంలోనే ఉంటుందన్నారు. క్రైస్తవ మతంలో ముస్లిం మతంలో పునర్జన్మ ప్రస్తావన లేదని పేర్కొన్నారు. హిందూమతంలో మాత్రం చచ్చిపోయిన తర్వాత కూడా మళ్లీ పుడతామని, ఇప్పుడు చేసిన తప్పులకు అప్పుడు ప్రాయశ్చిత్తం చేసుకోవలసిన పరిస్థితి నెలకొంటుందని నమ్ముతారన్నారు. సనాతన ధర్మాన్ని ఆచరించేవారు తప్పు చేయడానికి వెనుకాడుతారని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. హిందువులు అంటే సింధు పరివాహక ప్రాంతంలో నివసించి ఇండో సివిలైజేషన్ తర్వాత హిందువులుగా గుర్తింపు పొందారన్నారు. దానికి ముందు మనం ఆచరించింది, ఇప్పుడు ఆచరిస్తున్నది కూడా సనాతన ధర్మమేనని తెలిపారు.

సైన్స్‌ను ఏ ఒక్కరు ఎలాగైతే కనిపెట్టలేదో, అలాగే హిందూ మతం గురించి ఏ ఒక్కరు చెప్పలేదు. సైన్సును అనేకమంది కనిపెట్టినట్లుగానే, హిందూ ధర్మం గురించి అనేకమంది చెప్పారన్నారు. అన్య మతాల గురించి ఒకే వ్యక్తి చెబితే ఇతరులు ఆచరించారని, కానీ హిందూ మతం అనేది ఎంతోమందికి జ్ఞానులు చెప్పిన ఆదర్శాల ఆధారంగా ఆచరిస్తున్నదే సనాతన ధర్మమని పవన్ కల్యాణ్ వెల్లడించారని గుర్తు చేశారు. సనాతన ధర్మానికి భగవద్గీత ఒక గైడ్ వంటిదని పేర్కొన్న రఘురామ కృష్ణంరాజు, భగవద్గీతలో భగవంతుడైన శ్రీకృష్ణుడు తప్పు చేయకు, నీ విధిని నువ్వు నిర్వర్తించు అని చెప్పారని గుర్తు చేశాడు.... భగవద్గీత గురించి మాట్లాడాలంటే సమయం సరిపోదని ఆయన అన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

8

www.mahanaadu.com


డిజిటల్ న్యూస్ పేపర్ ॥ ఆదివారం 06, అక్టోబర్ 2024 ॥




## 35వ వార్షికోత్సవంలో 'శివ'

తెలుగు సినిమా చరిత్రలో 1989 అక్టోబర్ 5న విడుదలై ఓ సంచలనమ్ సృటించిన చిత్రం 'శివ'. ఈ చిత్రం విడుదలై 35వ వార్షికోత్సవం జరుపుకుంటుంది. శివ చిత్రానికి ముందు శివ చిత్రం తరువాత అన్నట్టుగా సినీ రహదారికి టర్నింగ్ మైల్ స్టోన్ గా ట్రెండ్ సెట్ చేసింది శివ మూవీ. అక్కినేని నాగార్జున టైటిల్ రోల్ ని పోషించారు. మొదటి చిత్రం తోనే సెన్సేషన్ క్రియేట్ చేసారు దర్శకుడు రామ్ గోపాల్ వర్మ. అక్కినేని నాగార్జున, అక్కినేని వెంకట్,యార్లగడ్డ సురేంద్ర అన్నపూర్ణ స్టూడియోస్ & ఎస్ ఎస్ క్రియేషన్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు.

అక్కినేని అమల కథానాయికగా, రఘువరన్ ప్రధాన విలన్‌గా, అతని సహచరుడుగా తనికెళ్ళ భరణి నటించి, డైలాగ్స్ కూడా అందించారు. ఈ చిత్రానికి ఇళయరాజా సంగీతం అందించారు. పాటలు వేటూరి, సిరివెన్నెల రాసారు. శివ చిత్రం మాఫియా నేపథ్యంలో కాలేజీ కుర్రాళ్ళ మధ్య జరిగే రాజకీయాలపై చిత్రీకరించబడ్డ సినిమా. తమిళంలో ఉదయంగా అనువదించబడగా, హిందీలో అక్కినేని నాగార్జున హీరోగా శివ టైటిల్ తో 1990 లో పునర్నిర్మించారు. 35వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంలో ఈ చిత్రానికి పనిచేసిన నటి.. నటులకు, టెక్నీషియన్స్ కు శుభాకాంక్షలు తెలిపారు రామ్ గోపాల్ వర్మ.



## 'విశ్వం' థర్డ్ సింగిల్

మాచో స్టార్ గోపీచంద్, దర్శకుడు శ్రీను వైట్ల ఫస్ట్ కొలాబరేషన్ లో వస్తున్న మోస్ట్ యాంటిసిపేటెడ్ మూవీ 'విశ్వం'. రీసెంట్‌గా రిలీజైన టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో సినిమాపై అంచనాలు మరింతగా పెంచింది. ఈ హై బడ్జెట్ ఎంటర్‌టైనర్‌ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, వేణు దోనేపూడి చిత్రాలయం స్టూడియోస్‌పై టిజి విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. దోనేపూడి చక్రపాణి ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఫస్ట్ సింగిల్ 'మొరాకో మగువా', సెకెండ్ సింగిల్ 'మొండి తల్లి పిల్ల నువ్వు' సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. మేకర్స్ ఈ రోజు థర్డ్ సింగిల్ వస్తాను వస్తానులే సాంగ్ రిలీజ్ చేశారు. చేతన్ భరద్వాజ్ లవ్లీ రొమాంటిక్ నంబర్ గా ఈ సాంగ్ ని బ్యూటీఫుల్ గా కంపోజ్ చేశారు. వెంగి రాసిన లిరిక్స్ లీడ్ పెయిర్ కెమిస్ట్రీని చాలా లవ్లీగా ప్రజెంట్ చేశాయి. కపిల్ కపిలన్ తన గ్రేస్ ఫుల్ వోకల్స్ తో కట్టిపడేశారు.

ఈ సాంగ్‌లో గోపీచంద్, కావ్యా థాపర్ కెమిస్ట్రీ మెస్మరైజింగా వుంది. ఫారిన్, బీచ్ ల్యాండ్ స్కేప్ లో షూట్ చేసిన ఈ సాంగ్‌లో విజువల్స్ అద్భుతంగా వున్నాయి.



## 'త్రికాల' టైటిల్ పోస్టర్ విడుదల

శ్రద్ధాదాస్, అజయ్, మాస్టర్ మహేంద్రన్ ప్రధాన పాత్రధారులుగా రిత్విక్ సిద్ధార్థ్ సమర్పణలో మినర్వా పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న భారీ చిత్రం 'త్రికాల'. 'స్క్రిప్ట్ ఆఫ్ గాడ్' ట్యాగ్ లైన్. మణి తెల్లగూటి దర్శకత్వంలో రాధికా శ్రీనివాస్ నిర్మాత గా, శ్రీసాయి దీప్ చాట్ల, వెంకట్ రమేష్ దాడి, ఓంకార్ పవన్‌లు సహ నిర్మాతలుగా ఈ చిత్రాన్ని నిర్మించారు. చిత్రీకరణను పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంటోంది. విజువల్ గ్రాఫిక్స్‌కు ఎంతో ప్రాధాన్యమున్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. భారీ బడ్జెట్‌తో ఫాంటసీ, హారర్ జోనర్ మూవీగా కుమారి ఖండం నేపథ్యాన్ని ఆధారంగా చేసుకుని, నేటి కాలానికి తగ్గట్టుగా మార్పులు చేర్పులు చేసి సినిమాను తెరకెక్కించారు. కుమారి ఖండాన్ని పరిచయం చేస్తూనే మూల కథకు పురాణ నేపథ్యంతో పాటు నూతన హంగులను అద్దుతూ టీమ్ సినిమాను ఆవిష్కరించింది. దేవి చిత్రంలో బాల నటుడిగా మెప్పించిన మాస్టర్ మహేంద్రన్ ఈ చిత్రంతో ప్రధాన పాత్ర దారుడుగా మీ ముందుకు వస్తున్నారు.



## హరుడు చిత్రం గ్లింప్స్

శివరామరాజు ఫేమ్ వెంకట్ తొలిసారి మాస్ హీరోగా నటిస్తున్న చిత్రం హరుడు. ఈట ప్రవీణ్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి రాజ్ తాళ్ళూరి దర్శకుడు. షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనులు చురుగ్గా సాగుతున్న హరుడు చిత్రం గ్లింప్స్ నాడు హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్ లో విడుదల చేశారు. అనంతరం ఈట ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ, సినిమా ఈ స్థాయికి రావడానికి కారణం ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేశారు. ఈ సినిమా దర్శకుడు రాజ్ తాళ్లూరి రాత్రింబవళ్ళు పనిచేశారు. హీరో వెంకట్, శ్రీహరి, సలోని, హెబ్బా పటేల్ నటించారు. ఇందులోని పాటలు ఆదరణ పొందేలా వున్నాయి. జెన్నా పాటలకు సంగీతం బాగా సమకూర్చారు. విడుదలైన గ్లింప్స్ చాలా బాగున్నాయి. మంచి విజయం సాధించాలని కోరుకుంటన్నా అన్నారు. దర్శకుడు రాజ్ తాళ్ళూరి మాట్లాడుతూ, ముందుగా నిర్మాత చైతన్యకు థ్యాంక్స్. ఐదు నిముషాల్లోనే కథ విని ఓకే చేశారు. వెంకట్ గారితో ఐదేళ్ళ జర్నీ వుంది. లవర్ బాయ్ గా చేసిన ఆయన మాస్ హీరోగా ఇందులో చేశారు. నటశాసింగ్ కూడా నటించింది. సంగీత దర్శకుడు జిన్నా, ఎడిటర్ మారుతీ బాగా పనిచేశారు. నాకు దర్శకుల టీమ్ సపోర్ట్‌గా వుండడంతో అవుట్ పుట్ బాగా వచ్చింది అన్నారు.



## 'అభిమాని' గ్లింప్స్ విడుదల

సినీ జర్నలిస్ట్, నిర్మాత సురేష్ కొండేటి సోషల్ మీడియాలో చాలా పాపులర్ అయ్యారు. ఇప్పటికే దేవినేని సహా అనేక సినిమాలతో ప్రేక్షకులను అలరించిన సురేష్ కొండేటి లీడ్ రోల్ లో ఓ మూవీ చేస్తున్నారు. సురేష్ కొండేటి హీరోగా అభిమాని అనే సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. నూతన సంవత్సరం సందర్భంగా ఆ సినిమాను అనౌన్స్ చేశారు. మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా మూవీ టీం ఒక పోస్టర్‌ను రిలీజ్ చేశారు. అభిమాని ది డిజైర్ ఆఫ్ ఏ ఫ్యాన్ (ఓ అభిమాని కోరిక) అనే ట్యాగ్?లైన్ తోనే సినిమా తెరకెక్కింది. భూలోకం, యమలోకం చుట్టూ తిరిగే కథలో ఈ చిత్రం రానుందని అర్థమవుతోంది. ఈ చిత్రానికి రాంబాబు దోమకొండ దర్శకత్వం వహిస్తుండగా.. ఎస్?కే రహ్మాన్, మరియు కంద సాంబశివరావు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. డ్రమ్స్ రాము మ్యూజిక్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. అయితే, అభిమాని చిత్రం త్వరలో రిలీజ్ కానుంది. ఈ క్రమంలో సురేష్ కొండేటి పుట్టిన రోజు (అక్టోబర్ 6) సందర్భంగా దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు చేతుల మీదుగా గ్లింప్స్ రిలీజ్ అయింది. ఈ సందర్భంగా దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు మాట్లాడుతూ "ఇప్పుడే సురేష్ కొండేటి ప్రధాన పాత్రలో నటించిన 'అభిమాని' మూవీ గ్లింప్స్ చూడడం జరిగింది. చాలా బాగుంది. 'అభిమాని' అనే టైటిల్ చాలా ఆరోగ్యకరంగా, చాలా బాగుంది. అక్కడే సినిమా సగం విజయం సాధించింది. అభిమాని అంటే కేవలం ఫస్ట్ డే ఫస్ట్ షోకి వెళ్లి సినిమా చూసి కాగితాలు ఎగరవేయడమే కాదు, తన అభిమాన హీరో చేసే మంచి కార్యక్రమాలు, వారిలో ఉన్న మంచి లక్షణాలు, వారు ఎంత కష్టపడి పైకి వచ్చారో తెలుసుకుని, తాను పాటిస్తూ పదిమందికి చెప్పాలి. అదే ఈ సినిమా యొక్క ముఖ్య ఉద్దేశం అని చెప్పారు. ఒక స్ఫూర్తిదాయకంగా ఈ మూవీ తీశారని అనుకుంటున్నాను. ఇక సురేష్ కొండేటి గురించి చెప్పాలంటే, తాను నాకు జర్నలిస్ట్‌గా ఉన్నప్పటి నుండే తెలుసు. అక్కడి నుండి తన ప్రయాణం జర్నలిస్ట్‌గా, డిస్ట్రిబ్యూటర్‌గా, నిర్మాతగా, నటుడిగా, ఇప్పుడు ప్రధాన పాత్ర పోషించే స్థాయికి ఎదిగిన తీరు చూస్తే నాకు చాలా ఆనందంగా ఉంది అన్నారు.




## 'డీమాంటే కాలనీ 2'... దూసుకుపోతున్న ప్రాజెక్ట్

నేషనల్, అక్టోబర్, 2024: స్ట్రీమింగ్ వరల్డ్‌ని దున్నేస్తోంది డీమాంటే కాలనీ2. 100 మిలియన్లకు పైగా స్ట్రీమింగ్ మినిట్స్ తో జీ 5లో హిస్టరీ క్రియేట్ చేస్తోంది డీమాంటే కాలనీ 2. దాదాపు దశాబ్దం క్రితం విడుదలైన డీమాంటే కాలనీ అద్భుతమైన విజయం సాధించింది. హారర్ కామెడీ విభాగంలో సరికొత్త ఒరవడికి తెరదీసింది. ఓ వైపు భయపెడుతూనే, నవ్వులు కురిపించి, ఈ జోనర్‌కి ప్రత్యేకమైన ప్రేక్షకులను క్రియేట్ చేసింది. అజయ్ జ్ఞానముత్తు తెరకెక్కించిన ఈ సినిమాలో అరుళ్ నిధి, ప్రియాభవానీ శంకర్ అద్భుతమైన నటనతో ఆకట్టుకున్నారు. మొదటి భాగం ఎక్కడ ఆగిందో, సరిగ్గా అక్కడి నుంచే రెండో భాగాన్ని స్టార్ట్ చేశారు మేకర్స్. ప్రస్తుతం జీ5లో ప్రదర్శితమవుతోంది డీమాంటే కాలనీ2. సాహసాలను ఇష్టపడే నలుగురు స్నేహితులు- శ్రీనివాసన్, విమల్, రాఘవన్, సాజిత్.. థ్రిల్‌ని ఇష్టపడే ఈ నలుగురూ డీమాంటే కాలనీలోని ఓ మేన్షన్‌కి వెళ్తారు. 19వ శతాబ్దంలో ధనికుడైన పోర్చుగీస్ బిజినెస్‌మేన్ జాన్ డీమాంటేకి చెందిన మేన్షన్ అది. అయితే అక్కడ పారానార్మల్ యాక్టివిటీస్ ఉంటాయి. ఎందరి శాపాలకో గురయి ఉంటుంది. దానివల్ల పలురకాల ఇబ్బందులకు గురయి ఉంటాడు అతను. అలాంటి వ్యక్తికి చెందిన మేన్షన్‌కి వెళ్లిన నలుగురికి ఏమయింది? అక్కడ ఇరుక్కున్న ఆ నలుగురికి ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి? వాటి నుంచి వాళ్లు ఎలా బయట పడ్డారు? అనే కథాంశంతో తెరకెక్కింది.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 06, అక్టోబర్ 2024







## కృష్ణా-గుంటూరు జిల్లాల

# పట్టభద్రుల శాసన మండలి నియోజకవర్గ ఓటర్లుగా

## నమోదుకు అవకాశం...

**సూచనలు :** ★ ఓటరుగా నమోదు చేసుకోవడానికి 1.11.2011 నాటికి పట్ట భద్రులై ఉండవలెను. ★ ఫామ్ - 18 ను భర్తీ చేసి ఇవ్వవలెను. ★ దరఖాస్తుతో పాటు ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలో నివాస ధ్రువ పత్రాన్ని ఆధార్/ఓటరు/రేషన్ కార్డ్/పాన్ కార్డు ఇతర గుర్తింపు కార్డు నకల కాపీలు జతపరచవలెను. ★ విద్యార్హత ధృవీకరణ పత్ర నకలు కాపీపై గెజిటెడ్ హోదాగల ఆఫీసర్ సంతకం / నోటరీతో రెండు పాస్‌పోర్ట్ ఫోటోలు జతపరచవలెను. ★ ఆన్ లైన్ లో ఫామ్-18ను డౌన్లోడ్ చేసుకుని సంతకాలు చేసి విద్యార్హత గుర్తింపు పత్రాలతో ఓటు నమోదు చేసుకోవలెను. ★ **ఇంటర్ / ప్లస్ 2 తో కూడిన 3 ఏళ్ళ డిప్లొమా పూర్తిచేసిన వారు కూడా అర్హులు.** ★ **పాత ఓటర్లు కూడా మరల ఓటర్లుగా నమోదు చేసుకోవలెను.** ★ మరిన్ని వివరాలకు మండల పరిషత్, రెవిన్యూ, మున్సిపల్ నగరపాలక సంస్థ కార్యాలయాల్లో సంప్రదించగలరు.

*http://ceoaperms.apgov.in/mlc_registrationIERO/form18.aspx*

**30.9.2024 - 6.11.2024**



ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించండి...

పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థికి మద్ధతు పలకండి

## మీ బోడేపూడి వెంకట సుబ్బారావు (బీఎస్ఆర్)

**మేనేజింగ్ డైరెక్టర్ - మహానాడు మీడియా**